# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 26-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:127 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మరో ఎయిరిండియాలో సాంకేతిక లోపం..

జైపూర్ నుండి ముంబైకి బయలుదేరిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. విమానం టేకాఫ్ అయిన 18 నిమిషాలకే పైలట్లు సాంకేతిక సమస్యను గుర్తించారు. వెంటనే అప్రమత్తమై విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీంతో విమానం సురక్షితంగా టేకాఫ్ అయిన ప్రదేశంలోనే ల్యాండ్ అయింది. ఈ సమయంలో విమానంలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది.

## మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు.



### ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డు

# బద్దలు కొట్టిన మోదీ


- ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు
- ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా మోదీ
- ఇవాళ్టితో ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 4,078 రోజులు పూర్తి
- ఇంతకుముందు ఈ రికార్డు దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేరిట

ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ఇవాళ్టితో ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 4,078 రోజులు పూర్తిచేసుకున్నారు. దీంతో దేశానికి ఏకబిగిన ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. దివంగత ఇందిరాగాంధీ 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు 4,077 రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే, దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదట ఆ రికార్డు సాధించిన విషయం తెలిసిందే. 2014, మే 26న నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆయన బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. దీంతో వరసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కిందిఅలాగే స్వాతంత్ర్యం తర్వాత జన్మించి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన కాంగ్రెసేతర వ్యక్తిగా మోదీ రికార్డుకెక్కారు. లోక్‌సభలో రెండు సార్లు పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలో వచ్చిన కాంగ్రెసేతర పార్టీ నేతగా కూడా ఆయన చరిత్ర సృష్టించారు. ఇందిరాగాంధీ (1971) తర్వాత అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టిన ప్రధానిగా నిలిచారు.

### కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి

# క్షిపణి పరీక్ష..


- ట్వీట్ చేసిన రాజ్‌నాథ్ సింగ్
- కర్నూలులోని ఎన్ఓఏఆర్‌లో ప్రతిష్ఠాత్మక పరీక్ష
- డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- 'ఎక్స్' వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర మంత్రి




### ధవళేశ్వరం వద్ద గోదావరి

# వరద ఉధృతి..


- వరద ఉధృతి పెరగడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను ఎత్తి అధికారులు
- ప్రస్తుతం 2,16,300 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల




### థాయ్‌లాండ్, కాంబోడియా

# బోర్డర్‌లో ఉద్రిక్తత

- థాయ్‌లాండ్, కంబోడియాలో యుద్ధమేఘాలు
- ఈ ఘర్షణలలో ఓ సైనికుడితో పాటు 15 మంది మృతి
- తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో అప్రమత్తమైన భారత్
- భారతీయుల కోసం థాయ్‌లాండ్‌లోని భారత ఎంబసీ కీలక అడ్వైజరీ జారీ




### ధన్‌ఖడ్‌కు విపక్షాల

# వీడ్కోలు విందు

విపక్షాల విందు పై కేంద్రం మౌనం..

- అనారోగ్య కారణాలతో ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ధన్‌ఖడ్
- ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు
- విందుకు ధన్‌ఖడ్‌కు ఆహ్వానం పలికిన విపక్షాలు




### రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్

# ప్రమాణస్వీకారం

- తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్
- జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు. కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు.

### ఐఏఎస్ శ్రీలక్ష్మి పిటిషన్ ను తోసిపుచ్చిన

# తెలంగాణ హైకోర్టు

- ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌పై హైకోర్టు కీలక తీర్పు.
- ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిని నిందితురాలిగా చేర్చిన హైకోర్టు.
- కోర్టు తీర్పుతో శ్రీలక్ష్మి పాత్రపై విచారణ జరపనున్న సీబీఐ కోర్టు.



హైదరాబాద్: ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలని శ్రీలక్ష్మి హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన హైకోర్టు.. పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. అక్రమ మైనింగ్ కేసులో కోర్టు ఇప్పటికే శ్రీలక్ష్మిని నిందితురాలిగా తేల్చడం, తాజాగా రివిజన్ పిటిషన్ కొట్టివేయడంతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ కొనసాగనుంది.శ్రీలక్ష్మి 2007-2009 మధ్య అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పరిశ్రమలు, వాణిజ్య కార్యదర్శిగా పనిచేశారు

### అశ్లీల కంటెంట్ ప్రసారం చేస్తున్న 25 యాప్‌లపై

# కేంద్రం కొరడా

- అశ్లీల, చట్ట విరుద్ధ కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నాయని ఆరోపణలు
- ఉల్లు, ఆల్ట్, దేశీ ఫ్లిక్స్ సహా పలు యాప్‌లపై నిషేధం
- కంటెంట్ కంటే లైంగిక దృశ్యాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న యాప్‌లు




అశ్లీల, చట్టవిరుద్ధ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తూ ఉల్లు, ఆల్ట్, దేశీఫ్లిక్స్, బిగ్ షాట్స్ సహా 25 ఓటీటీ (ఓవర్-ది-టాప్) ప్లాట్‌ఫామ్‌లు, వెబ్‌సైట్‌లను ప్రభుత్వం నిషేధించింది. ఇవి పలు భారతీయ చట్టాలను, ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 (సెక్షన్ 67 మరియు 67ఎ), భారతీయ న్యాయ సంహిత, 2023 (సెక్షన్ 294), మహిళల అసభ్యకరమైన చిత్రణ (నిషేధం) చట్టం, 1986 (సెక్షన్ 4) వంటి పలు భారతీయ చట్టాలను ఉల్లంఘించాయని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఎంఐబీ) గుర్తించింది.సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ ప్లాట్‌ఫారమ్‌లు అశ్లీల, లైంగికంగా స్పష్టమైన కంటెంట్‌ను ప్రదర్శిస్తున్నాయి. ఇది భారత చట్టాలకు విరుద్ధం.

### తెలంగాణ క్యాబినెట్

# భేటీ వాయిదా




### ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన

# సుప్రీంకోర్టు




- రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం
- నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు
- ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ

# కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. సంక్లిష్టమైన సాంకేతికతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3గా వ్యవహరిస్తున్నారు. అయితే, దీని సాంకేతిక వివరాలను వెల్లడించలేదు. గతంలో డీఆర్డీవో పత్రాలు, బహిరంగ సమాచారం ప్రకారం గతంలో పరీక్షించిన యూఎల్‌పీజీఎం-వీ2 వేదికపైనే దీనిని అభివృద్ధి చేశారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని డీఆర్డీవోకు చెందిన ఎన్ఓఏఆర్ పరీక్ష కేంద్రాన్ని దీని కోసం ఎంచుకున్నారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను ఉపయోగించారు. ఈ ఆయుధం ఫిక్స్‌డ్‌వింగ్ మానవరహిత విమానాలను కూల్చివేయడానికి ఉపయోగిస్తారు

# కేంద్రం మౌనం.. ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ప్రతిపక్షాలు వీడ్కోలు విందు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అనారోగ్య కారణాల దృష్ట్యా ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేయగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దానిని ఆమోదించారు. అయితే, ఆయన రాజీనామాకు ఇతర కారణాలు కూడా ఉండొచ్చని ప్రతిపక్షాలు అనుమానిస్తున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల జరిగిన బీఏసీ సమావేశంలో ధన్‌ఖడ్‌కు వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేయగా, కేంద్రం ప్రభుత్వం స్పందించలేదని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆయనకు వీడ్కోలు విందు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

# ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి..

తెలుగు రాష్ట్రాలతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. వరద ఉధృతి పెరగడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 2,16,300 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా మిగతా చోట్ల కూడా ముసురు వాతావరణం నెలకొంది. రెండు రాష్ట్రాల్లోని వాగులు, వంకలు, నదులకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా లంక గ్రామాల్లోకి వరద నీరు చేరింది. రాబోయే మూడ్రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# థాయ్‌లాండ్, కాంబోడియా బార్డర్‌లో ఉద్రిక్తత..

థాయ్‌లాండ్, కంబోడియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరు దేశాల సరిహద్దు వెంబడి అనేక ప్రాంతాల్లో రెండు దేశాలకు చెందిన సైనికుల మధ్య భీకర ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణలలో ఓ సైనికుడితో పాటు 15 మంది మృతి చెందారు. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు భారతీయుల కోసం థాయ్‌లాండ్‌లోని ఇండియన్ ఎంబసీ కీలక ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టింది. భారత పౌరులు థాయ్‌లోని ఏడు ప్రావిన్స్‌లవైపు ప్రయాణించొద్దని తెలిపింది. ఉబోన్ రాట్చథాని, సురిన్, సిసాకెట్, బురిరామ్, సా కాయో, చంతబురి, ట్రూట్.. ఈ ఏడు ప్రావిన్స్‌లకు దూరంగా ఉండాలని సూచించింది. ఇదిలాఉంటే.. సరిహద్దు పొడవున ఆరు ప్రాంతాలలో ఘర్షణలు జరుగుతున్నట్లు థాయ్ రక్షణ శాఖ ప్రతినిధి సురసంత్ కాంగ్‌సిరి తెలిపారు. బుధవారం థాయ్‌లో జరిగిన మందుపాతర పేలుడు తాజా ఘర్షణలకు కారణమైంది. ఈ పేలుడులో ఐదుగురు థాయ్ సైనికులు గాయపడ్డారు. ఈ మందుపాతర పేలుడుకు కంబోడియా కారణమని థాయ్ ఆరోపించగా, అది ఏనాటి మందుపాతరో అయి ఉండవచ్చని, దీంతో తమకు సంబంధం లేదని కంబోడియా చెబుతోంది. ఈ నేపథ్యంలో బార్డర్ గుండా ఇరు దేశాల సైనికులు ఘర్షణకు దిగారు. రెండు దేశాల సైనికుల మధ్య సరిహద్దు వెంబడి శుక్రవారం తెల్లవారుజామున రెండోరోజు కూడా తీవ్ర స్థాయిలో ఘర్షణలు జరిగాయి.

# తెలంగాణ క్యాబినెట్ భేటీ వాయిదా

తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ రోజు సచివాలయంలో జరగాల్సిన క్యాబినెట్ భేటీని సోమవారానికి వాయిదా వేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు మంత్రివర్గ సమావేశం జరగాల్సి ఉంది. అయితే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. అదేవిధంగా, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొంటున్న నేపథ్యంలో మంత్రివర్గ సమావేశం వాయిదా వేసినట్లు తెలుస్తోంది. క్యాబినెట్ భేటీని సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు అధికారవర్గాల సమాచారం.

# ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది.ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, వివక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# మానవత్వం చాటుకున్న యాదాద్రి ముస్కాన్ పోలీస్ టీమ్




ఆలేరు జూలై 25 (నిజం చెపుతాం) తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి డివిజన్ ముస్కాన్ పోలీస్ టీమ్ శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మంతపురి గ్రామ శివారులోని కోళ్ల ఫామ్‌లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు బాల కార్మికులను గుర్తించి,రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు (ఐపీఎస్) ఆదేశాల మేరకు,ముస్కాన్ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ భనావత్ ఆనంద్ నాయక్ నేతృత్వంలో ఆ పిల్లలను మంతపురి ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.అనంతరం స్వంత ఖర్చులతో టీమ్ సభ్యులు చిన్నారులకు స్కూల్ బ్యాగులు,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంలో పిల్లల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది,గ్రామ ప్రజలు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బండారి ప్రసాద్ ముదిరాజ్,రాజు నాయక్,రవితేజ,అశోక్,ఉమెన్ కానిస్టేబుల్ కృష్ణ భవాని,పిల్లల సంక్షేమ శాఖ హరిబాబు,ఎన్.జి.ఓ ప్రతినిధి అశ్విని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం





చౌటుప్పల్,జులై25 (నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో శ్రీ భవాని అమ్మవారికి మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దేవస్థానముకు విచ్చేసే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.పట్టువస్త్రాలతో,పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ..హశ్రీ భవాని అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని స్పష్టం చేశారు.ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు కలగడంతో పాటు చౌటుప్పల్ మున్సిపాలిటీ సైతం అభివృద్ధి బాటలో పయనిస్తుందని దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఆశాభావం వ్యక్తం చేశారు.శ్రావణమాసము 3వ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు సమయపాలన పాటించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య,డాక్టర్ ఉజ్జిని మంజుల,ప్రధాన కార్యదర్శి, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యక్షులు బోబ్బిళ్ళ సంధ్య,కోశాధికారి పోలోజు శ్రీలత,దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్,తూర్పాటి నరసింహ,మహిళా భక్తులు చింతల విజయ లక్ష్మి,బత్తుల లత,సందగళ్ళ విజయ, మునుకుంట్ల పద్మ,ఉప్పల కుసుమ,కొసనం అనురాధ, బొడ్డు నిర్మల ముటుకుల్లోజు నీరజ,దాడి పద్మ,కొంపల్లి లక్ష్మి,వనం మమత, సువర్ణ,అనూష, యామిని,పారిజాత,నిమ్మల ఆండాలు,గర్దాసు లక్ష్మి,బొబ్బిళ్ళ సుజాత,అయ్యాడపు రజిత,బొడ్డు నిర్మల,ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ,పార్శి నికిత,పార్శి శైలజ, బొబ్బిళ్ళ యశోద,వర్కాల స్వప్న,పబ్బు మౌనిక, సురోజు శోభారాణి,గట్టు సక్కు భాయ్,పోలోజు జయశ్రీ, పోలోజువాణి,దాచేపల్లి లక్ష్మి,బద్ధం స్వప్న, కటకం సునీత,ముటుకులోజు విజయ, తదితర మహిళా భక్తులు పాల్గొ

# గౌలికార్ జవహర్ లాల్ మృతి పార్టీకి తీరని లోటు:డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



యాదగిరిగుట్ట,జూలై25(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు గౌలికార్ జవహర్ లాల్ మరణించడం బీజేపీ పార్టీకి తీరనిలోటని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి కుటుంబానికి బీజేపీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ యొక్క బలోపేతానికి జవహర్ లాల్ చేసిన కృషి ఎంతో గొప్పదని వయసు మీద పడుతున్న కూడా, ఒకవైపు క్యాన్సర్ తో పోరాడుతూ అనారోగ్యంతో ఉన్నా కూడా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ బలోపే కృషి చేశాడని కొనియాడారు. నేటి యువతరం నాయకులు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి అచ్చయ్య,పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ఆకుల చంద్రమౌళి, సీనియర్ నాయకులు రాఘవుల నరేందర్,వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రంగసత్యం, బెలిదే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి





**- తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిన్నచూపు**
**- రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను విద్యకు దూరం చేసే వైఖరిని మానుకోవాలి**
**- విద్యాశాఖ మంత్రిని నియమించాలి**
**- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్,తిగుళ్ళ శ్రీనివాస్**

చౌటుప్పల్,జులై25 (నిజం చెపుతాం):భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అరవిందో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కళాశాల బాయ్స్ గర్ల్స్ నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీజ,మనిషా, దుర్గాప్రసాద్,సిద్ధార్థ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం విద్యకు దూరం చేసే విధంగా రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ, విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా చేసే మొండి వైఖరిని మానుకోవాలని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కానీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యారంగ సమస్యలు చెప్పుకుందామంటే రాష్ట్రంలో విద్యకు మంత్రి లేకపోవడం,మధ్యం శాఖకు మంత్రిని పెట్టడం ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాలని వారు మాట్లాడుతూ అన్నారు.ఇప్పటికే గ్రామాలనుంచి కళాశాలకు వస్తున్న విద్యార్థులు గ్రామాలలో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించలేని పరిస్థితిలో ఉన్నారని, తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. చేయని యెడల మండలంలో ఉన్న విద్యార్థులు అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్,ఒనలంద డిగ్రీ కళాశాల కార్యదర్శి,సృజన, అధ్యక్షులు ప్రవీణ్ కళాశాల విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# రైసింగ్ టు రెస్పాన్సిబిలిటి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,జులై25(నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ నగర్ 18,వ వార్డులో అన్న మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్లో రైసింగ్ టు రెస్పాన్సిబిలిటి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఆయనతో పాటు స్థానిక ఎస్సై విజయ్ భార్గవ్,డైరెక్టర్ తేరా చిన్నప రెడ్డి,ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు వెంటనే ఇవ్వాలి

ఆలేరు జూలై 25 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 8లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించి,వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కొలనుపాక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గడిచిన కొంత కాలంగా ఆ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలకు నివాస హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్, తహశీల్దార్‌లను అనేకసార్లు కోరినప్పటికీ స్పందన లేకపోయిందన్నారు.ప్రభుత్వ భూమిని పేదలకు కేటాయించి,పట్టాలు మంజూరు చేయాలని,ఇందిరమ్మ ఇండ్లకు అర్హత కల్పించి వారికి ఆవాస హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.పేదల కోసం సీపీఐ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి భూములు



కేటాయించి,బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోతు ప్రవీణ్,కొలనుపాక గ్రామ కార్యదర్శి పున్నబోయిన రవి,ఉపేందర్,మోతే భవాని,కావడి న ే ం ద , ే ్య , వ ు ా ని క ే , న ( ం ా సరిత,భాగ్యలక్ష్మి,సుశీల,యాకుబు,సంధ్య,అర్జున్,శంకర్ లు పాల్గొన్నారు.

# ముసీ పరివాహక గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ సురిగి సైదులు**

నేరేడుచర్ల, జూలై 25 నిజం చెపుతాం న్యూస్: మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేతేపల్లి వద్ద మూసీ ప్రాజెక్ట్ రెండు క్రస్ గేట్లు ఎత్తి దిగువకు 1260 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నందున వరద ఉధృతి ఎక్కువగా వస్తుందని అన్నారు. కావున మండలంలోని సోమారం, యల్లారం, పులగంబండ తండా, రోళ్లవారిగూడెం, ముసి ఒడ్డు తండా గంటవాలగూడెం, చిల్లేపల్లి గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చేపల వేట కోసం ఎవరు ముసీలోకి దిగకూడదని, సమీప ప్రాంత రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైన ఏదైన ప్రమాధం సంభవిస్తే వెంటనే సమచారం అందించాలని కోరారు.డాలి

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**- జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్సు రాంబాబు.**

నేరేడుచర్ల, జూలై 25నిజం చెపుతాం న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్సు రాంబాబు అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 54 రోజు శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో పాల్గొని పట్టణంలోని 6వ వార్డులోని బైపాస్ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అన్నారు. రానున్న తరాల వారికి ఉజ్వల భవిష్యత్తును అందించడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం 2వ వార్డులో తడిచెత్త, పొడి చెత్తతో ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం ఎలా అనే విషయం అవగాహన కల్పించారు. ప్రతి ఫ్రైడేని డ్రై డేగా పాటించాలని, వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురిగి సైదులు, మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ అధికారులు అంజయ్య, వార్డు అధికారులు, ఆర్పీలు, మెప్మాలు, ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుల్లో సిబ్బంది కొరతను తీరుస్తా





హుజూర్ నగర్ జులై 25 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద హుజూర్ నగర్ న్యాయస్థానాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నట్లుగా గుర్తించానని నూతన సిబ్బందిని కేటాయించి ఆ సమస్యను త్వరలోనే తీరుస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఆమె హుజూర్ నగర్ కు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘన స్వాగతం పలికి తదుపరి నిర్వహించిన పరిచయ కార్యక్రమ సభ లో ఆమె మాట్లాడారు. న్యాయస్థానాలలో మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తానని ఆమె తెలిపారు. సింగిల్ కోర్టు గా ఉన్న హుజూర్ నగర్ ను 6 కోర్టుల హుజూర్ నగర్ గా మార్చిన ఘనత బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాం రెడ్డి కే దక్కిందన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ తమ వృత్తులలో పనిచేసి మానసికంగా అలసిపోతుంటారని అలాగే మానసిక ఒత్తిడికి గురువుతారని అందువల్ల మానసిక శారీరక ఉల్లాసానికి న్యాయస్థానాల ప్రాంగణంలో ఇండోర్ ఆటలు ఆడటానికి క్రీడా స్థలి ని ఏర్పాటు చేసుకోవాలని ఆమె న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తిగా తను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పనిచేశానని తనకు తన వృత్తి తృప్తిని కలిగించిందన్నారు. అంతకుముందు ఆమెను న్యాయవాదులు గజమాల, శాలువా బొకే లతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె కోర్టును కూలంకుశంగా పరిశీలించారు. రామస్వామి గుట్ట వద్ద న్యాయస్థానాలకు నూతనంగా కేటాయించిన స్థలాన్ని ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, నారపురాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, రవికుమార్, అడిషనల్ పి పి బొబ్బకోటిరెడ్డి, ఏజీపీలు రేణుకాదేవి, సురేష్ కుమార్, పోలీస్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నాగారం జులై 25. నిజం చెపుతాం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో బట్టు నాగేష్ గురువారం మృతి చెందగా శుక్రవారం ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి ఉపేందర్ రావ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ నాగు సరస్వతి వెంకన్న, పెరమళ్ళ జాన్ వెస్లీ, గట్టురవి,కల్లెట్లపల్లి రాములు, సోమయ్య,సూరయ్య, నరసింహ,బాలు, తిగుళ్ల వెంకన్న, లింగయ్య,సురేష్, వంగూరి.లింగమలు, కన్నబోయిన



వ ు ేహ ా ష్ , బా ల య ్య , జ న్న య ్య , మల్లయ్య,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు సైదులు,వెంకన్న, ఎస్కే రఫీ,పులిగుండ్ల

# రామపురం లోపలు ప్రదేశాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు





హుజూర్ నగర్ జులై 25 నిజం చెపుతాం న్యూస్ నకిలీ మద్య కేసులో విచారణ లో భాగంగా రామాపురం లో పలు ప్రదేశాల లో దాడులు నిర్వహించడం జరిగింది ఇందులో రామాపురం,దొండపాడు కు చెందిన పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా రంగిశెట్టి సైదేశ్వర్ రావు అను వ్యక్తి ఇంటి నుండి 6 కాటన్ల నకిలీ మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనది.అతని స్నేహితుడైన ప్రవీణ్ మరియు నరేష్ ల వద్ద నుండి 30 లీటర్ల స్పిరిట్ ను స్వాధీనం చేసుకోవడమైనది అనంతరం వారిని విచారించి కొట్టే సైదేశ్వర్ రావు అను వ్యక్తి తన బంధువుల పొలం లో పాతి పెట్టారన్న సమాచారం మేరకు అక్కడ తవ్వి తీయగా 50 కాటన్ల మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనది.అతనికి సహకరించిన నాగ సైదేశ్వర్ రావు, వీరభద్రం,గురువయ్య లను అరెస్టు చేయడమైనది ఈ కేసు లో 9 మంది పై కేసు నమోదు చేసి వీరి లో 7 గురి ని రిమాండ్ కు తరలించడమైనదిఇప్పటి వరకు ఈ నకిలీ మద్యం కేసు లో 3 కేసు లలో 16 మంది పై కేసు నమోదు చేయడం జరిగింది వీరిలో 11 మంది ని అరెస్ట్ చేసి జైల్ రిమాండ్ కి తరలించడం జరిగిందిఇప్పటి వరకు 3 కేసుల్లో కలిపి 870 లీటర్ల స్పిరిట్ ను,100 కాటన్ల ఎంసీ విస్కీ పేరున నకిలీ మద్యం ను,హీల్స్,లేబుల్స్,కాప్స్ తో పాటు ట్రాక్టర్ మరియు ట్రాలీవెర్నా కార్ స్కూటీ ని స్వాధీనం చేసుకోవడమైనది ప్రధాన నిందితుడు తోట శివ శంకర్ కోర్ట్ లో లొంగి పోవడం జరిగింది.ఇతని ని రిమాండ్ కు తరలించడమైనది.ఇతను మెల్ల చెర్వు లోని శివ పార్వతి వైన్స్ 2 నందు నౌకర్ నామా గా పని చేస్తున్నందున అట్టి షాప్ ను కూడా సస్పెండ్ చేయడం తో పాటు మూసి వేసి సీల్ చేయడమైనదిం

# రెవిన్యూ సదస్సులో వచ్చిన భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...



**- జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు.**

నేరేడుచర్ల, జూలై 25(నిజం చెపుతాం న్యూస్):భూభారతి నెలకొన్న సమస్యలను పరిష్కరించడంకోసం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షణ్ణంగా పరిశీలించాల వాటిని త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్సు రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నేరేడుచర్ల మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో భూములకు సంబంధించిన వివిధ సమస్యలపైన మొత్తం 2072 రఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిలో ఇప్పటికే 1500 మందికి నోటీసులు జారీ చేశారని 20 మంది రైతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించారని తెలిపారు. మిగిలిన దరఖాస్తులలో న్యాయమైన వాటిని గుర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడంతో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. అందరూ సమయానికి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురిగి సైదులు, డిప్యూటీ తహసీల్దార్ మౌనిక, ఆర్క నర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

# నేలకొండపల్లి మండల ప్రజలకు మరియు రైతు సోదరులకు విజ్ఞప్తి

పాలేరు, జూలై 26 నిజం చెపుతాం న్యూస్ ) వర్షాలు అధికంగా కురుస్తున్నడటం వలన విద్యుత్ వినియోగదారులు మరియు రైతు సోదరులు ఈ వర్షా కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు. మీ ఇండ్లలో బట్టలు ఆరవేయడానికి కరెంటు స్తంభాలకు దండాలు కట్టరాదు మరియు పశువులను కట్టివేయవద్దు.కాలం చెల్లిన సర్వీస్ వైర్ లను వెంటనే మార్పించగలరు. విద్యుత్ శాఖ వారి అనుమతి లేకుండా సరఫరా నిలిపివేయకుండా వైర్ ల మీద లేదా దగ్గరలో వున్న చెట్లను నరక వద్దు. వ్యవసాయ క్షేత్రం లో విద్యుత్ స్తంబాలు ఒరిగిన లేదా విద్యుత్ వైర్ లు క్రిందకు వెళ్లాడుతున్న వెంటనే విద్యుత్ శాఖ వారికి తెలియజేయగలరు. విద్యుత్ వైర్ లు ఎక్కడ తెగి పడిన వాటిని ఎటువంటి పరిస్థితులలో చేతులతో తాకరాదు. రైతు సోదరులు నాసిరకం బదులుగా నాణ్యమైన పరికరాలు వాడగలరు. విద్యుత్ శాఖ వారికి తెలియకుండా విద్యుత్ నియంత్రికల వద్దకు వెళ్లడం, కరెంటు స్తంబాలు ఎక్కడం,ఫ్యూజ్ లు వేయడం ప్రమాదం వర్షాలు అధికంగా కురుస్తున్నందున మీ పంట చేలల్లో మోటార్లు నీటిలో మునిగేటట్లు ఉంటే విద్యుత్ శాఖ వారి



సిబ్బంది లేదా అనుభవం వున్న ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సహాయం తో మోటార్ కనెక్షన్ తొలగించగలరు.మీ ఇంటి దగ్గర లో కానీ మీ వ్యవసాయ క్షేత్రం లో కానీ విద్యుత్ సమస్యలు తలెత్తిన లేదా ప్రమాదం పొంచి వున్న యెడల సకాలంలో స్పందించి సంబంధిత లైన్ మెన్ లేదా కరెంట్ ఆఫీస్ కు తెలపగలరు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాల్సిందే

**- కేంద్రం నిర్లక్ష్య వైఖరి విడాలి**
**- బీఎస్పీ ముదిగొండ మండల మాజీ అధ్యక్షులు: పల్లెపొంగు రాజశేఖర్**



పాలేరు, జూలై 26 ( నిజం చెపుతాం న్యూస్ )భారతదేశంలో 3 శాతం ఉన్న సామజిక వర్గానికి 10శాతం రిజర్వేషన్ లను రాత్రికి రాత్రే అమలు అయ్యేటట్లు చేసిన ప్రధాని మోడీకి 60 శాతం ఉన్న బీసీ లకు రిజర్వేషన్ లను అమలు చేయడానికి ఏ చట్టం, శాసనం అడ్డంగా మారిందోదేశ ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంకు ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ లపై కేంద్రం ప్రభుత్వంకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. దేశంలో 60శాతంకు పైగా ఉన్న బీసీలు చట్ట సభల్లోకి వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం అమలు తరువాత బహుజన్ సమాజ్ పార్టీ చేసిన ఉద్యమంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం 25శాతం రిజర్వేషన్ లను బీసీలకు ఇచ్చింది .అది కూడా కేవలం విద్య, ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్ లు అమలు అవుతున్నాయి.కానీ చట్ట సభలో మాత్రం అది అమలుకు నోచుకోవడం లేదు.కనుక పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టి తీరాల్సిందేనని బీఎస్పీ మాజీ మండల అధ్యక్షుడు పల్లెపొంగు రాజశేఖర్ డిమాండ్ చేయడం జరిగింది.

# నిద్రమత్తులో ఇంటిగోడపైకి కారు ఎక్కించిన వ్యక్తి..

నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు జరగడం సర్వసాధారణం. అలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉంటాయి. కానీ, ఓ డ్రైవర్ నిద్రమత్తులో కారును ఏకంగా ఇంటి గోడపైకి ఎక్కించాడు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీని తాలూకు వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. శంభీపూర్‌లో నిద్రమత్తులో డ్రైవింగ్ చేస్తూ వచ్చిన డ్రైవర్ కారును ఇంటి గోడపైకి ఎక్కించాడు. ప్రమాదం జరిగిన సమయంలో భారీ శబ్ధం రావడంతో ఇంటి యజమానులు నిద్రలేచి బయటకు వచ్చి చూశారు. ఇంటి బయట కనిపించిన దృశ్యం చూసి వారు నివ్వెరపోయారు.

# తూరుబాక కల్వర్టు వద్ద ఇసుక లారీలు నడవద్దని ధర్నా



- సి ఐ అశోక్ హామీ మేరకు ఆందోళన విరమింపు

భద్రాచలం జులై 25(నిజంచెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం కల్వర్టు రోడ్డుపై అత్యధిక లోడుతో ఇసుక లారీలు రోజు 100 నుంచి 200 రోజు తిరుగుతున్నాయి. దీని ప్రభావం వల్ల అక్కడ ఉన్న రోడ్డు, చిత్తడి చిత్తడి అయిపోయి బాగా డామేజ్ అయిపోయింది.ఈ లారీలు తిరగడం వల్ల కనీసం ఆంబులెన్స్ రావడానికి కూడా మార్గం సరిగ్గా లేదు.అందువలన తూరుబాక కలవర్టు వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావులపల్లి పృద్వి, నిమ్మగడ్డ శ్రీనివాస్, చంచల కృష్ణ, తణుకు సాగర్, సాగర్, వాగే వెంకటేశ్వరరావు, తూరుబాక సర్పంచ్ భూక్య చందు, బానోతు నగేష్, జక్కుల శరత్ ,మోతుకూరి సాయిబాబు, మోతుకూరి వినోద్, గుమ్మడి అనిల్ మరియు తూరుబాక యూత్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



- వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ

పాలేరు, జూలై 25 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక మచ్చ వీరయ్య భవనంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ కూలి మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కూలీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, పాలకులు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు దేశంలో పేదల సంఖ్య తగ్గినదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తూ ఆ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన అన్నారు. వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఎప్పుడు నుంచి ఇస్తారో ప్రకటించాలని, రూ. 500/-ల కే సిలిండర్ పథకం హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా కూలీలకు రోజు వారి కూలీని రూ. 400/- లాగా చేసి సమగ్ర చట్టం చేయాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా రాయల శ్రీనివాసరావు, కార్యదర్శిగా వేల్పుల భద్రయ్య, కార్యవర్గ సభ్యులు గా కందుల తిరపతి, పంద్రాకోల రాంబాబు, మేడి నారాయణ, వేల్పుల లక్ష్మణ్, సామినేని రాంబాబు, ఇరుకు సునీత, తలారి యశోద, వేల్పుల పద్మ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రాష్ట్ర సంఘ నాయకులు వస్తవాయి జానకి రాములు, ఎర్ర శ్రీనివాసు, బట్టు పురుషోత్తం, కళ్యాణ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో కోతికి ఘనంగా అంత్యక్రియలు

## - గ్రామంలో ఊరేగింపు.. జలాభిషేకం చేసిన ప్రజలు



పాలేరు , జులై 25 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శ్రావణ శుక్రవారం విద్యుత్ షాక్ తో కోతి మృతి చెందింది. గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ పైనా కోతులు తిరుగుతుండగా కరెంట్ వైర్ తగిలి ఓ పెద్ద కోతి విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో గ్రామస్థులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో కోతికి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామం మొత్తం ఊరేగింపు నిర్వహించారు. ప్రజలందరు పాల్గొని సంబురంగా కోతికి అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెండ్ర అంజయ్య, మాజీ సర్పంచ్ కొండా సత్యం, అంబాల లింగయ్య, కొండా శ్రీనివాస్ రావు, గుండమాల గాంధీ, గోపి శ్రీను, బెజవాడ శ్రీకాంత్, ఐతగాని కోటి, గోపయ్య, కిషోర్, వెంకన్న, ఎల్లయ్య, వీరబాబు, హుస్సెన్, బాలకృష్ణ, నాగేశ్వరరావు, రోశయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ముమ్మరంగా డ్రైనేజీలు పూడిక తీత పనులు



పాలేరు, జులై 25 నిజం చెపుతాం న్యూస్ ) కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో ఏళ్ళ తరబడి పూడిపోయి ఉన్న కచ్చ డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, కచ్చ డ్రైనేజీలు గత పదేళ్ళుగా పూడిక తీయకపోవడంతో అవి పూడిపోయి వరద నీరు ఇండ్లలోకి వచ్చి, చిన్న పాటి వర్షానికి జలమయమవుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు రావడం కాలనీ ఇండ్లలోకి వెళ్ళడంతో ఇళ్ళు జలమయమైయ్యాయి. దీంతో స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో డ్రైనేజీలను పూడిక తీయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. కాగా నాయకులు స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని, కాలనీ పరిస్థితిని వివరించి సీసీ, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గోపి లక్ష్మయ్య, సిబ్బంది గోపి రమేష్, కత్తి వెంకటేశ్వర్లు, బాలబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# తురుబాక బ్రిడ్జి పనులు మరియు తాత్కాలిక రోడ్ ను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం జులై 25(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం,తురుబాక గ్రామంలో బ్రిడ్జి నిర్మాణ పనులను మరియు తాత్కాలిక రోడ్ కుంగిపోయిందని సోషల్ మీడియా లో వచ్చిన సందర్భంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వయంగా వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఎమ్మెల్యే సంబంధిత రోడ్ కాంట్రాక్టర్ తో మాట్లాడి మరమత్తు పనులను దగ్గర ఉండి పనులను చేపించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- ఎస్సై విద్యాచరన్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 25 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.కింది సూచనలు ఖచ్చితంగా పాటించాలి:వర్షాల సమయంలో ఎవరూ నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న వాగులు, వంకలు, చెరువులు మరియు లోతైన ప్రాంతాలకు వెళ్లకండి. విద్యుత్ తీగలు తెగి పడే అవకాశమున్నందున, వాటికి దూరంగా ఉండండి. ఏదైనా ప్రమాదకర పరిస్థితి కనిపించినట్లయితే వెంటనే 100 నంబరుకు సమాచారం ఇవ్వండి.పిల్లలను బయటకు పంపకుండా ఇంటి వద్దే ఉంచండి. ఆటల కోసం నీటి ప్రాంతాలకు వెళ్లకుండా చూడండితక్కువ స్థాయిలో ఉన్న ప్రాంతాలలో నివసించే వారు ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించుకునే ఏర్పాట్లు చేసుకోవాలి.అవసరమైతే పోలీస్ స్టేషన్ లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించండి. సహాయానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాము.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్నారాయణఖేడ్ శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలే నాకు కొండంత బలం





- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రజలు

జూలై 25 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా శాసనసభ్యులు, గౌరవనీయులు మాలోత్ రాందాస్ నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు వైరా నియోజవర్గ అభివృద్ధి ప్రదాత వైరా శాసనసభ్యులు గౌరవనీయులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా పూల బొకే శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు,చౌడం నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు,రామ్ శెట్టి నాగేశ్వరరావు,కొమ్మినేని నాగేశ్వరరావు,మంద నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు,

# మురికి కూపంలో అశోక్ నగర్ కొత్త కాలనీ..

- పారిశుద్ధ్యం మరచిన అధికారులు....
- కాలనీలో సమస్యలపై పర్యటించిన సిపిఎం బృందం



భద్రాచలం జులై 25( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ సిపిఎం బృందం సమస్యలపై పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత అనేక పర్యాయాలు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. అశోక్ నగర్ కొత్త కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గత అనేక నెలలుగా డ్రైనేజీ పూడిక తీయకపోవడం తో పిచ్చి మొక్కలు, పిచ్చి చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయని అన్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మారుమూల కాలనీల పట్ల అధికారులు వివక్షత వీడాలని, పేదల నివాస ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యం చేపట్టాలని, దోమల మందు పిచికారి చేయాలని, బ్లీచింగ్ చల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, చాట్ల శ్రీనివాస్, అజయ్ కుమార్, కనక శ్రీ, శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ స్థానిక నాయకులు చెన్నూరి వెంకటరమణ జానకమ్మ, హైమావతి, లంబు రమణ, వై పూర్ణిమ, మునీశ్వరరావు, సాంబ, 17వ వార్డు జోన్ కన్వీనర్ డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డులను లబ్ది దారులకు పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల,జులై 25 (నిజం చెపుతాం) శుక్రవారం రోజున ధర్మపురిలోని ఎస్.ఆర్.ఆర్. గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి మంజూరైన 5,630 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని ఆన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆన్నారు. 10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిందని , రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని, ఇది కాకుండా ప్రజాపాలనలోనూ ధరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. మీ వివరాలను పరిశీలించి.. అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారు. అంతేకాకుండా... కుటుంబ సభ్యుల పేర్లు జోడింపు ప్రక్రియ కూడా వేగంగా చేస్తున్నారు..ప్రభుత్వం రేషన్ కార్డుల ప్రక్రియ పై దృష్టి సారించింది. ప్రజాపాలన, గ్రామసభలతో పాటు మీ సేవ కేంద్రాలలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.కొత్తగా తీసుకుని తెల్లరేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులుగా నిర్ణయించింది. ముఖ్యంగా 500 రూపాయలకు వంట గ్యాస్ పథకాన్ని అమలు చేయడంతో పాటు గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేయనున్నది. రేషన్ కార్డులు పొందిన వెంటనే వీరు సంబంధించిన మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. దాంతో వెంటనే ఆ సంక్షేమ పథకాలు తెల్ల రేషన్ కార్డులు పొందిన కొత్త వారికి కూడా వర్తించనున్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మంత్రి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం

జగిత్యాల, జూలై 25 (నిజం చెపుతాం). తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల లోని బిఎల్ఎన్ గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, రాగం రమేష్, కోశాధికారి మేన్నేని శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు గోపాటి నరేందర్ రావు, మాకు రాజలింగం, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన



కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు మాణిక్యం గంగాధర్, బొల్లం అజయ్ కుమార్, శ్రవణ్ కుమార్, భోగ సాగర్ ఉన్నారు.

# జిహెచ్ఎంసి పారుశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లు పంపిణీ,





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జులై 25( నిజం చెపుతాం) డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పారితోషికం ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మేళగాలని అన్నారు, కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి సానిటేషన్ సిబ్బంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు

జగిత్యాల, జులై 25 (నిజం చెపుతాం). ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా, బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు. అనంతరం పాఠశాల కిచెన్ను పరిశీలించి, వంటగదిలో శుభ్రత, ఆహార నాణ్యతపై దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాము , ఎంఈఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.నా

# అనారోగ్యంతో మృతి చెందిన కొట్టె కిషన్ కుటుంబాన్ని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,జులై 25,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలం టీజీపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టె కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ టీజీపల్లె లోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





# నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

లోకేశ్వరం, జులై 25( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలోశుక్రవారం నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోది కే దక్కుతుందన్నారు. నియోజక వర్గంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం తహసీల్దార్ సర్ఫరాజ్ ఖాన్, ఎపిడివో రమేష్ , మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు. నూతన గ్రామ పంచాయతి భవనాలకు భూమి పూజ... లోకేశ్వరం మండలం లోని అర్లి- గుడిసెర మరియు నరసింహ నగర్ తండా









గ్రామాలలో నూతన గ్రామ పంచాయితీ భవనాలకు శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ భూమి పూజ చేశారు. బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు... అర్లీ –గోడిసెర మాజీ సర్పంచ్ కారగిరి గంగాధర్, రమణారెడ్డి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆసక్తులై బిజెపి పార్టీలో చేరారు. వీరితో పాటు యువకులు బిజెపిలో చేరారు.

# నూతన రేషన్ కార్డులతో అర్హులకు మరింత మేలు



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 25 (నిజం చెపుతాం)నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు చేకూరిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల జారీతో పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయని అన్నారు. ముధోల్ నియోజక వర్గానికి సంబంధించి 11 వేల 352 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 17609 మంది కుటుంబ సభ్యుల పేర్ల మార్పు, చేర్పులు జరిగాయని అన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డులు లేని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కున్నారని, ఇక నుంచి ఆ సమస్యలు తీరిపోతాయని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం ఉచితంగా పోషక విలువలు కలిగి పోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. గ్రామాల వారిగా అధికారులు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందిస్తారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ డీలర్లు ప్రజలకు ప్రతీ నెలా క్రమం తప్పకుండా సమయానికి బియ్యాన్ని అందించాలని సూచించారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ ఉచిత బియ్యాన్ని బయట అమ్ముకోకుండా, వినియోగించుకోవాలని కోరారు. చాలా ఏండ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు ఇవ్వడం మంచి విషయం అని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శివకుమార్, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీపీవో, లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 25 (నిజం చెపుతాం)ఈ నెల 27వ తేదీన (ఆదివారం) జరగబోయే గ్రామ పాలనా అధికారులు (జీపీవో), లైసెన్స్ సర్వేయర్ల నియామక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీవో పరీక్ష నిర్వహణకు పట్టణంలోని చాణక్య పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మొత్తం 55 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షకు అభ్యర్థులను 10 గంటలలోపు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. ఈ పరీక్షకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వెల్లడించారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 85 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షకు ఏడి సర్వే %ఊ% ల్యాండ్



రికార్డ్స్ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరగాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్ష సమయంలో మూసివేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు సెల్ ఫోన్లను పరీక్ష కేంద్రాలకు అనుమతిలేదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఏడి సర్వే %ఊ% ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఆర్. సుదర్శన్, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, పర్యవేక్షకులు మోతిరాం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వము పోరాటాన్ని ఆపలేదు

**- విద్యారంగ సమస్యలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతూనే ఉంటాం**

**- యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 25 (నిజం చెపుతాం) భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిన్న యుఎస్ఎఫ్ఐ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే 23 జిల్లాలో యుఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అర్ధరాత్రి ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ అలాగే సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ రాష్ట్రం నాయకత్వం పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భైంసా మండలంలోని వశిష్ట జూనియర్ కళాశాలలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ,డిఇఓ,పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి




చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ మరియు గురుకులాలకుసొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తక్షణమే సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరియు ఇతర విద్యారంగ సమస్యల పరిష్కార డిమాండ్లతో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిస్తే దానిని విఫలం చేయడానికి ముందస్తుగా అరెస్టు చేసిన నాయకత్వాన్ని విడుదల చేయాలి. పైన తెలిపిన డిమాండ్లను పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిర్మల్ కమిటీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్ పరిశీలన






**-మారబోయిన రవి యాదవ్ సమస్యల పరిష్కారానికి పూర్తి మద్దతు**

శేరిలింగంపల్లి, జులై 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్ను ఈ రోజు పరిశీలించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్, పాఠశాలలో కనిపించిన చిన్నచిన్న సమస్యలను తక్షణం పరిష్కరించడానికి బీఆర్ఎస్ కుటుంబం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రాంగణంలో శుభ్రతా లోపాలు కొన్ని తరగతి గదులలో అవసరమైన మరమ్మతులు విద్యార్థులకు సరైన సదుపాయాల అభావం . రవి యాదవ్ మాట్లాడుతూ "జిల్లా పరిషత్ స్కూల్ల అభివృద్ధికి మేం నిరంతరం కృషి చేస్తున్నాము. ఈ స్కూల్ల సమస్యలను త్వరగా పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటాం" స్కూల్ల శుభ్రత కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించడం అవసరమైన మరమ్మతుల కోసం జీహెచ్ఎంసి అధికారులను సంప్రదించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు, శ్రీకాంత్ యాదవ్,రవి కుమార్, సాయి నందన్ ముదిరాజ్,శ్రీనివాస్,స్వామి, సురేష్ తదితరులు పాలుగొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల- నల్లగండ్ల శాఖలో ఘనంగా పదవీ నియామక కార్యక్రమం.




## - విద్యతో పాటు నాయకత్వ గుణాల పెంపొందింపు పై ప్రత్యేక దృష్టి %-% తల్లిదండ్రుల ప్రశంసలు .

శేరిలింగంపల్లి, జులై 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నల్లగండ్ల శాఖలో విద్యార్థి నాయకత్వాన్ని గుర్తిస్తూ పదవీ నియామక కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పాఠశాల చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారికి భవిష్యత్తు నాయకులుగా మారేందుకు బలమైన మౌలికమైన దశలను సిద్ధం చేస్తున్నాయనీ స్కూల్ ప్రిన్సిపాల్ యు. వాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హూడా లేఅవుట్ అధ్యక్షులు జలంధర్ హాజరై, విద్యార్థుల్లో మానవీయ విలువలు, సేవా భావం, మరియు నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి పై మాట్లాడారు. ఈ వేడుకలో డీన్ నాగరాజు, సి బ్యాచ్ ఇన్‌ఛార్జ్ శ్రీ లక్ష్మి, పదవ తరగతి ఇన్‌ఛార్జ్ శాంతి, సిసిఐ ఇన్‌ఛార్జ్ మానస తదితరులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై, తమ పిల్లలు నాయకత్వ బాధ్యతలు స్వీకరిస్తున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ లీడర్లు, క్రీడల కెప్టెన్, సాంస్కృతిక కార్యక్రమాల కెప్టెన్, అలాగే నాలుగు హౌస్‌లకు చెందిన కెప్టెన్లు, ఉప కెప్టెన్లు తమ పదవులకు తగ్గట్లుగా బ్యాడ్జులు మరియు సాష్‌లు స్వీకరించారు. ప్రిన్సిపాల్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి, విధులను నిబద్ధతతో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యలోనే కాదు, విద్యార్థుల్లో ప్రజల ముందు మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ గుణాలు, సహకారం, బాధ్యతా భావం వంటి అంశాలను అభివృద్ధి చేసే ఉద్దేశంతో విద్యార్థుల ఎన్నికలు, పదవీ నియామక కార్యక్రమాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోందనీ తెలిపారు. ఈ కార్యకలాపాలు విద్యార్థుల్లోని నాయకత్వ నైపుణ్యాలను వెలికితీయడమే కాకుండా, వారికి ఓటమి-విజయాలపై అవగాహన కల్పిస్తూ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతున్నాయన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో వేదిక భయం తొలగించి, తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రేరణగా మారుతున్నాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. పలువురు తల్లిదండ్రులు స్పందిస్తూ పాఠశాల విద్యతో పాటు ఈ తరహా విలువైన కార్యక్రమాలను నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. మా పిల్లల నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్న ఈ ప్రయత్నాలకు మేము పాఠశాల నిర్వహణను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని తెలిపారు. "నాయకత్వం అనేది కేవలం తరగతి గదిలో నేర్పే పాఠం కాదు. ఇది వ్యక్తిత్వ వికాసానికి మూలస్తంభమని, పాఠశాల విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యం, సమాజంతో మమేకం అయ్యే విధంగా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందనీ ప్రిన్సిపాల్ వాణి అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బోధన సిబ్బంది, విద్యార్థుల కృషిని అతిథులు మరియు తల్లిదండ్రులు ప్రశంసించారు.

# చటన్ పల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆర్ ఆర్ బి అధికారులు స్థల పరిశీలన




షాద్ నగర్ జులై 25(నిజం చెపుతాం)బీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ చటన్ పల్లి ఫ్లై ఓవర్ నిర్మాణ లను వై ఆకారంలో 184 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న స్థానిక నాయకులు ఆర్ఆర్ బి అధికారులు కొలతలను సుచించారు, ఈ సందర్భంగా 24 మీటర్ల రైల్వే అనుమతులు రావాలని పేర్కొన్నారు త్వరలో అనుమతి రాగానే పనులను ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ బి ఏఈ రవీందర్, సందీప్ కుమార్ కాంట్రాక్టర్ టి వి రావు,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, రవి కుమార్,నీరటి వాసు, సందీప్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, శేఖర్,రవితేజ,రమేష్, రాజుల యదయ్య,మన్నే రవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారికి పూజలు నిర్వహించిన శ్రీశైలం యాదవ్...



గండిపేట్, జూలై 25 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి బోనాల జాతరలో భాగంగా లంగర్ హౌస్ అఖిల భారతీయ యాదవ సంఘం అధ్యక్షుడు ఆరేళ్ల శ్రీశైలం యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల జాతర ముగింపులో భాగంగా గురువారం రాత్రి ఆలయ కమిటీ చైర్మన్ చంటిబాబు ఆరేళ్ల శ్రీశైలం యాదవ్ తో పాటు ఆరేళ్ల వెంకటేష్ యాదవ్ ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ తీగుళ్ల విజయ్ కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో భాగీదారి న్యాయ్ సమ్మేళన్'లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ జులై 25 (నిజం చెపుతాం)బీ శుక్రవారం ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో పార్టీ ఓబీసీ సెల్ నిర్వహించిన 'భాగీదారి న్యాయ్ సమ్మేళన్'లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నింటిలో కుల గణన మరియు "జనాభా ఎక్స్-రే" నిర్వహణకు పార్టీ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. కుల ఆధారిత జనాభా గణనను మరియు రిజర్వేషన్లపై 50% పరిమితిని తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, రాజ్ ఠాకూర్, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ హనుమంత్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయికల్ శ్రీనివాస్, అప్పరెడ్డిగూడ మాజి డిప్యూటీ సర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లోనూ తాలిబన్ రాజ్యం..

నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం తీవ్ర వివాదంలో చిక్కుకుంది. మహిళల దుస్తులపై ఆంక్షలు విధించడం, ప్రభుత్వ ఉద్యోగుల నిరసనలను నిషేధిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్‌లే ఇందుకు కారణం. ఈ పరిణామాలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శకు దారితీశాయి. కొందరు దీనిని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబాన్ పాలనతో పోల్చారు. ఈ వారం ప్రారంభంలో బంగ్లాదేశ్ బ్యాంక్ (సెంట్రల్ బ్యాంక్) తన మహిళా ఉద్యోగులు పొట్టి దుస్తులు, స్లీవ్ లెస్ దుస్తులు, లెగ్గింగ్స్ ధరించకుండా నిషేధించింది. శరీరమంతా కప్పే సంప్రదాయ దుస్తులైన చీరలు, లేదా సల్వార్ కమీజ్‌లను ధరించాలని

# సామాజిక న్యాయం కోసం సమైక్యత గొంతు..




## - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జులై 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బీసీ బిల్లుకు అన్ని పార్టీలు సహకరించాలి. కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమక్షంలో ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన 'భాగీదారీ న్యాయ' సమ్మేళనంలో తదితర డివిజన్ ల కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కామెంట్స్.. అణగారిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత, బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమంపై సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి.. 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్. ఓబీసీల అభివృద్ధి కోసం మాట్లాడే ప్రతి గలం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులు, బీసీ సంఘాల ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల జులై 25 (నిజం చెపుతాం):మండల పరిధిలోని సంద్రాల గడ్డ తండాకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్త సబాత్ జగన్ మాతృమూర్తి దేవులి అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయాన్ని నర్సంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ నాయక్ తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు సమాచారం ఇవ్వగా ఆయన మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి హనుమాన్ రాథోడ్ నాయక్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయాలని చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,జులై 25,(నిజం చెపుతాం న్యూస్) కవ్వాల్ టైగర్ జోన్ పేరిట అటవీ శాఖ అధికారులు అమలు చేస్తున్న అన్యాయ ఆంక్షలను తొలగించాలని డిమాండ్ చేస్తూ భూమాచారి మరియు బద్రి నాయక్ గత పది రోజులుగా జన్నారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షకు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడటం బీఆర్ఎస్ పార్టీ ప్రథమ కర్తవ్యం అని ఈ పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు తెలుపుతున్నామని ఈ ఆంక్షల వల్ల స్థానిక జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐ.టి.ఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆలేరు జూలై 25 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యువతీ యువకులకు జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పారిశ్రామిక శిక్షణా సంస్థలలో (ఐ.టి.ఐ) 2025-26,2026-27 విద్యాసంవత్సరాలకు సంబంధించిన 2వ విడత ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. చివరి తేదీ 31-07-2025 గా ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వం ఐటీఐ ఆలేరు ప్రిన్సిపాల్ / కన్వీనర్ బి.హరికృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు (ఎస్.ఎస్.సి,కులం సర్టిఫికెట్,1వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్లు మొదలగునవి) స్కాన్ చేసి ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ అడ్మిషన్లు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించబడతాయి. దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థులు %https://iti.telangana.gov.in% అనే వెబ్‌సైట్‌ను సందర్శించవలెను. సహాయ సమాచారం లేదా సందేహాల కోసం ఈ మొబైల్ నెంబర్‌కు సంప్రదించవచ్చు 9866843920.

Skill India
कौशल भारत - कुशल भारत
Industrial Training Institute

# పాఠశాలలను,అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం.

తుర్కపల్లి, జూలై 25(నిజం చెపుతాం) : స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలంలోని మల్కాపూర్,గంధమల్ల గ్రామాలని శుక్రవారం కేంద్ర బృందం సందర్శించి.....ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న శ్రద్ధ, వ్యక్తిగత మరుగుదొడ్ల పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్త నిర్వాహన తీరుపై స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం నిర్వహణ,కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బృందం అధికారి జుబేదా బేగం,ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీవో ఎర్ర నారాయణ, పంచాయతీ కార్యదర్శులు నవీన్ ,సందీప్ రెడ్డి, మహమ్మద్ అల్తాఫ్ ,రామ్ నాయక్, పద్మజ, జ్యోతి ,ఎస్బిఎం జిల్లా కోఆర్డినేటర్ నాగబాబు ,సాంకేతిక సహాయకులు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# లావణ్య ఐ'కేర్ హాస్పిటల్ అండ్ ఆప్టికల్స్ ప్రారంభోత్సవం చేసిన కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్




చౌటుప్పల్,జూలై 25 (నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డులో లావణ్య ఐకేర్ హాస్పిటల్ అండ్ ఆప్టికల్స్ నుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజ్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటంరాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,వీరమల్ల సత్తయ్య,ల్యాబ్ టెక్నీషియన్ శివ,చుక్క సుదర్శన్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షుడిగా నీల నరసయ్య,ఉపాధ్యక్షుడిగా ఎర్రగుంట అనిల్



రాజపేట,జూలై 25(నిజంచెపుతాం)మండలంలోని కుర్రారం గ్రామం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని శుక్రవారం మండలపార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్,రాష్ట్ర నాయకుడు బుడిగే పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా నీలా నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా ఎర్రగుంట అనిల్,ప్రధాన కార్యదర్శిగా రాగుల రాజు, కోశాధికారిగా కత్తుల అంజిరెడ్డి,కార్యవర్గ సభ్యులుగా వల్లూరు సంజీవ,రాగుల బాలయ్య,కత్తుల నర్సిరెడ్డి, గంపల ఆంజనేయులు, అనుప నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం నాయకులు ఇంజ నరేష్,నమిల కేదారి గౌడ్,బొడ్డుల నాగేష్, బొంతు సుధాకర్,బడే ఎల్లయ్య,పాండవుల బసవరాజ్,నరసింహారెడ్డి,పెంటపర్తి రాజిరెడ్డి, రమేష్,శీను, సంతోష్ రెడ్డి, భూపతి యాదగిరి,రాగుల చంద్రయ్య, బాలయ్య,బాల్ద చంద్రయ్య,సునీల్,దామోదర్ రెడ్డి,ప్రకాశం, సంజీవ,వెంకటేశం,బాల్ద మధు,నరేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్



మోటకొండూరు: జూలై 25(నిజం చెపుతాం)యాదాద్రి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టరు,ఔట్ పేషెంట్,ఇన్ పేషెంట్,ల్యాబ్,ఫార్మసీ రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు.డయేరియా,డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సమయపాలన పాటించాలని,ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.గ్రామ పారిశుధ్య సిబ్బంది,ఇతర అధికారుల సహకారంతో డ్రైడే ఫ్రైడే నిర్వహించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ విజయ్,వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ,స్టాఫ్ నర్స్ కవిత,ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,సందీప్,అంజయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి కి వినతి..

### - చేనేత సంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ..



చౌటుప్పల్,జులై25 (నిజం చెపుతాం): చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకొచ్చారు..ఉమ్మడి నల్గొండ మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన సంఘాల నేతలు..శుక్రవారం హైదరాబాదులోని నివాసంలో రాజ్ గోపాల్ రెడ్డి గారిని కలిసి పలు సమస్యలను విన్నవించారు..వాటిలో ముఖ్యంగా ప్రతి చేనేత మగ్గానికి ఉన్న జియో ట్యాగ్ అనుబంధ కార్మికులను మొత్తం ముగ్గురు ఉండేలా చూడాలని(గతంలో జియో ట్యాగ్ అనుబంధ కార్మికులు ముగ్గురు ఉండేవారు ప్రస్తుతం ఇద్దరికీ కుదించారు)...350 సంఘాలకు సంబంధించిన 50 కోట్ల రుణాలను మాఫీ చేసి కొత్తగా మళ్లీ రుణాలను మంజూరు చేయాలని, చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.. తన రాజకీయ ప్రస్థానమే చేనేత సంఘాల సమస్యల పరిష్కారంతో మొదలైందని గుర్తు చేస్తూ..తప్పకుండా జియో టాగ్ అనుబంధ కార్మికుల పెంపు,రుణమాఫీ కొత్త రుణాల మంజూరు,చేనేత సంఘాలకు ఎన్నికల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. రాజ్ గోపాల్ రెడ్డి గారిని కలిసిన వారిలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన సిరిపురం,చౌటుప్పల్,మోత్కూరు,మునుగోడు,పలివెల,పుట్టపాక,సొసైటీ సభ్యులతో పాటు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సొసైటీ సభ్యులు ఉన్నారు...నా

# మండల తహసీల్దార్ ని సన్మానించిన విలేకరులు



డిండి జులై 25, నిజంచెపుతాం : డిండి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన హన్మంతు శ్రీనివాస్ గౌడ్ గారికి నేడు గుండ్లపల్లి మండల పలు పత్రిక జర్నలిస్టులు తహసీల్దార్ గారికి శాలువాతో సన్మానించడము జరిగింది ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,(నిజంచెపుతాం )మహమ్మద్ జహంగీర్ (త్రినేత్రం), గుమ్మకొండ సుధాకర్ ( పయనించే సూర్యుడు), ముడి శ్రీను ( నవ భారత్) ముడి లింగం (తెలంగాణ వాణి) తదితరులు పాల్గొన్నారు

# వీల్ చైర్ అందజేసిన కొండేపూడి నాని



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)జూలై 25..నిజం చెపుతాం న్యూస్..రంగంపేట మండలం దొడ్డిగుంటకి చెందిన అనారోగ్యంతో,బాధపడుతున్న నిరుపేద బాలికకి స్థానిక కూటమి నాయకుడు కొండేపూడి నాని తన సొంత నిధులతో వీల్ ఛైర్ అందజేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.... అవసరంలో ఉన్న వారికి తన వంతు సహాయం అందజేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కొండేపూడి నానిని పలువురు నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

# ఘనంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 25(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం,భువనగిరికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం భువనగిరిలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి,సామాజిక రుగ్మతలను రూపుమాపాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ,ఎన్ పి ఆర్డీ జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్,టాప్రా జిల్లా అధ్యక్షులు పోలి శంకర్ రెడ్డి,కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు,నాయకులు దయ్యాలు బాల్ నర్సయ్య,మచ్చ ఉపేందర్,జాగిల్లపురం అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.ం

# ఉద్యమాల ఉపాధ్యాయులు ఉసాకు ఘణనివాళి



ఆత్మకూర్(ఎం) జులై 25 (నిజం చెపుతాం) ఉసా పై ప్రేమతో ఆయన సహచరులు పుల్లాయిగూడెంలోని ఉ.సా స్థూపం వద్ద ఉసా చిత్ర పటాన్ని పూల మాలలతో అలంకరించి ఉద్యమ జోహార్లు అర్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ గడ్డం సదానందం, సామాజిక ఉద్యమల నేత ఈ సందర్భంగా గడ్డం సదానందం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉ.సా కమ్యూనిస్టు విప్లవ కారుడిగా అనేక ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతాంగ సమస్యల పరిష్కారా నికి కృషి చేసారని తెలిపారు. కరెంట్ సమస్య పై,సాగునీటి కోసం వేలాది ఎడ్లబండ్లతో జరిపిన ప్రజా ఆందోళనకు ప్రభత్వం దిగి వచ్చిందని గుర్తు చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాలన్నింటా ఉ.సా సుపరిచితుడని తమ ప్రియతమ ఉద్యమ నేతను కోల్పోయమనీ ఉ.సా తమ కోసం చేసిన పోరాటాలనూ కొనయాడుతున్నారని అన్నారు. నక్సల్బరీ స్రవంతి రివిజనిజంతో పాటు, బ్రాహ్మ ణిజంతో పోరాడినంత సీరియస్ గా పోరాడక పోవడం వలననే కులం సమస్య అలానే ఉందని ఉ.సా. చెప్పే వారని తెలిపారు.నేడు మనం ముస్లింలను, క్రైస్థవులను దళితులను తగినంతగా కలుపుకు పోలేక పోతున్నా మన్నామని చెపుతూ ఉండే వారని అన్నారు. కలుపుక పోవడం అనేది వర్గపోరాటం నుండి ప్రక్కకు పోవటం కాదనే విషయాన్ని మొదట గుర్తించా లని, దళితుల మీద జరిగే దాడులకు ఒక వ్యూహం ఉందని అది అవర్ణ వ్యతిరేక సవర్ణ వ్యూహంలో భాగంగా ఈ దేశంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజేపి ఆర్ఎస్ఎస్ హిందూ ఫాసిజంను నెలకొల్పుతున్నా యని నిరంతరం వివరించే వారని గుర్తుచేశారు. హిందు ఫాసిజాన్ని ఓడించా లంటే మొదట సామాజికంగా సవర్ణ ఫాసిజాన్ని ఓడించాలని తెలిపారని, అంబేద్కర్ మహ నీయుడు టూ ట్రాన్స్ఫర్ ది ఇండియన్ సొసైటీ ఈ సామాజిక వ్యవస్థను సామాజిక పరివర్తనలోకి తీసుకు రావాలని ఏనాడో చెప్పాడని తెలిపిన ఉ.సా మన నుండి దూరమై అప్పుడే అయిదేండ్లు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారుకొత్తగట్టు మల్లన్నమాట్లాడుతూ ఉద్యమాల ఉపాధ్యాయుడైన ఉ.సా దేశంలోఉన్న కుల వ్యవస్థను ఎత్తి చూపి, దానిని తుది ముట్టించందే విప్లవం విజయవంతం కాదని స్పష్టంగా చెప్పారని అన్నారు. అందుకు తగిన సిద్ధాంతాన్ని, కార్యచరణను ఎన్నుకొని పనిచేస్తున్న క్రమంలో ఎన్నో ఆటు పోటులను, అవమానాలను ఎదుర్కొ న్నారని తెలిపారు..ఉ.సా ఒక లెజెండ్ అని కీర్తించారు. ఉ.సా కమ్యూనిస్టు విప్లవ కారుల కుల-వర్గ జమిలి పోరాట సిద్ధాంత కర్త ఆర్గానిక్ ఇంటలెక్చు వల్, సోషల్ యాక్టివిస్ట్, మార్క్స్ పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను కల గలిపిన విప్లవ మేధావని పేర్కొన్నారు. అందుకే ఉ.సా ను ఇండియన్ గ్రాంసీ అంటారని గుర్తు చేశారు. ఉ.సా ప్రత్యేకమైన ఆహార్యం, కంచులా మోగీ ఉపన్యాసం, అనితర సాధ్యం కానీ విశ్లేషణ, ఆయన ఆశయాలు, ఐడియాలజీ, దేశీయ ప్రాపంచిక దృక్పథం అన్నీ మన మధ్య సజీవంగా ఉన్నాయని.ఉ.సా ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళులని అన్నారు ఈ కార్యక్రమం లో జీడిమల్ల పెద్ద పిచ్చి రెడ్డి, చిన్నపిచ్చి రెడ్డి, బుచ్చిరెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, జక్కుల క్రిష్ణ యాద వ్, ప్రవీణ్, కాసీం, తదితరులు పాల్గొన్నారూ

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



వలిగొండ జూలై 25 (నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభలు వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 29వ తేదీన జరుగుతున్నది ఆ మహాసభలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎక్స్ ఎమ్మెల్యే పల్ల వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొంటారు. దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయక రైతన్న సమస్యలు కార్మిక సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తున్నాయని ఆ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఈ మహాసభలో చర్చించి తగు నిర్ణయం తీసుకోబడుతుంది. ఆ మహాసభల కరపత్రం శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, సలబద్రి రవీందర్, అంబటి అంజయ్య, పులిపలుపుల మల్లేశం, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మచ్చ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసే పనిలో బీఆర్ఎస్ నాయకులు..

### - ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తో భోజనం చేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 25 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే పనిలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం రోజు రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక మూడు నెలల బియ్యం ఒకటే నెలలో ఇచ్చిన రేవంత్ రెడ్డి ని ఆ బియ్యం బాగోలేదని పురుగులు పట్టిన బియ్యం ఇస్తున్నారని తెలియని అమాయకులతో టిఆర్ఎస్ నాయకులు చెప్పించి రాక్షసానందం పొందారు విషయం తెలుసుకున్న ఎన్ ఎస్ యు ఐ టీం బాయ్స్ హై స్కూల్లో పనిచేసే లింగమ్మ అనే వంట మనిషిని కలిసి విషయం తెలుసుకొని స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్కూల్ లో " విద్యార్థుల తో భోజనం చేస్తూ భోజనం అలా ఉంది అని అడిగితే ..? విద్యార్థులు అందరూ సంతోషంగా భోజనం బాగుంది అని "థాంక్ యూ రేవంత్ అన్న థాంక్ యూ మే ఘ అన్న " అని విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.పాఠశాల లో మీకు ఏమన్నా బకాయి బిల్లులు ఉంటే ఎమ్మెల్యే ని అడిగి సమస్యను పరిష్కరించుకోవాలని ఇలా బిఆర్ఎస్ నాయకులు చేసే దుష్ప్రచార పనులకు అక్రమాలకు అమాయకులు బలి కావద్దని రేవంత్ రెడ్డి ఇస్తున్న బియ్యం ఎలా ఉన్నాయో ఆరోజు మాట్లాడిన లింగమ్మ అనే వ్యక్తిని అడిగి తెలుసుకొని తెలిసి తేలిక బిఆర్ఎస్ వాళ్లు చేసే దుష్ప్రచారాలకు వారు చెప్పే మాటలకు నమ్మి మోసపోవద్దని వారికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ , పాకనటి కృష్ణ ,లతీఫ్ , ఎస్ . ఎల్. న్ రమేష్ , బ్రహ్మం చారి విభూది నారాయణ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ , అనిల్ , నరేష్ యాదవ్ , అబ్రార్ , భాను యూత్ కాంగ్రెస్ నాయకులు వాకిటి ఆదిత్య , దిలీప్ గౌడ్ తదుతారులు పాల్గొనడం జరిగింది.

# మహిళలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 25 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమైక్య సంఘం కార్యాలయంలో జిల్లాలోని మండల మహిళా అధ్యక్షులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయమూర్తి మాట్లాడుతూ. అవసరం కలిగి ఉన్న అన్ని వర్గాల మహిళలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా చట్టాల గురించి వివరిస్తూ గృహహింస చట్టం 2005 మరియు పోష్ యాక్ట్ గురించి తెలియజేశారు. గ్రామాలలో ఉన్న మహిళలకు ఉచిత న్యాయ సేవలు గురించి తెలియజేయాలని మండల అధ్యక్షులకు సూచించారు మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, జిల్లా మేనేజర్లు ఆనందం మరియు నాగ మల్లిక పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు రాక..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 25 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా పర్యటన నేపథ్యంలో నేడు లక్ష్మి కృష్ణ గార్డెన్స్ బ్యాంకిట్ హాల్లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్ర రావు ఈ నెల27న వనపర్తి జిల్లా పర్యటనకు రానున్నారని పెబ్బేరు మీదుగా రానున్న రాష్ట్ర అధ్యక్షులకు వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంట దగ్గర దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకనున్నారని మర్రికుంట నుండి జిల్లా కేంద్రంలోకి దాదాపు 1000 ద్విచక్ర వాహనాల ర్యాలీతో నగర వీధుల గుండా పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నారని అనంతరం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో 3000 మంది కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరగనుందని రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతనికై ప్రతి మండలానికి ఒక ముఖ్య నాయకుడు బాధ్యత తీసుకొని 9 మండలాలలో సన్నాహక సమావేశాలు జరిపామని గత స్థానిక ఎన్నికల్లో 50% పోటీ చేసే అవకాశం ఉండేదని కానీ ఇప్పుడు ప్రతి ఎంపీటీసీ/ జడ్పిటిసి స్థానానికి ముగ్గురు నలుగురు పోటీ పోటీపడే అభ్యర్థుల జాబితా జిల్లా పార్టీకి అందిందని రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్క స్థానానికి బిజెపి పోటీలో ఉంటుందని టిఆర్ఎస్ లేదా ఏ పార్టీతో కూడా లోపాయి గారి ఒప్పందం పెట్టుకునే దుస్థితి బిజెపికి లేదని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల్లో 100% బిజెపి అభ్యర్థులు అన్ని స్థానాల్లో





బిజెపి గుర్తుపైనే పోటీ చేయనున్నారని స్పష్టం చేశారూ.తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత నెలకొందని రైతు భరోసా ద్వారా వ్యతిరేకతను అధిగమించాలని చూసినా సాధ్యం కాలేదని వడ్లకు ఇస్తానన్న బోనస్ గత పంటకిచ్చి ఈ పంటకు ఎగొట్టాడని మహిళలకు 2500/- ఇవ్వలేదని నిరుద్యోగ భృతి పంగనామం పెట్టాడని పెన్షన్ 4000/- చేస్తానని మాట తప్పేడని ఏ గ్రామంలో సంపూర్ణ రుణమాఫీ కాలేదని కౌలు రైతులు రైతు కూలీలకు రైతు భరోసా జాడేలేదని ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎన్నికలు వస్తున్నాయని హడావిడిగా ముగ్గు పోస్తున్నారని ఎక్కడ కూడా క్లారిటీ లేదని ప్రభుత్వానికి అధికారుల మధ్య సమన్వయ లోపంతో చాలామంది ప్రజలు తమ ఇళ్ళను కూల్చి వేసుకున్నారని తీరా ముగ్గు పోసే సమయానికి జాగ తక్కువ ఉందని ఇళ్ళను ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అదేవిధంగా పెరిగిన ధరలతో ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం చేయలేరని ఇల్లు పూర్తి కాకుండా ప్రజలు అప్పుల పాలు కానున్నారని పేర్కొన్నారు.బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలన చూసిన ప్రజలు కుటుంబ పాలన అవినీతి పెరిగిపోవడంతో టిఆర్ఎస్ ను ఓడించారని ప్రస్తుతం కూడా కవిత లిక్కర్ దందా పార్టీ వ్యతిరేక వ్యవహారం, కేసీఆర్ బయటికి రాకపోవడం కాళేశ్వరం అవినీతిలో అధికారుల సోదాల్లో కోట్లాది డబ్బులు నగలు బంగారం ఆస్తులు దొరకడం ఫోన్ టాపింగ్ కాళేశ్వరం కుంగిపోవడం తదితర వ్యవహారాలతో టిఆర్ఎస్ మళ్లీ గెలిచే అవకాశం లేదు అన్నారు.పాత్రికేయ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక డ్రైవ్

**- శ్రీమతి ఎం.ఆర్.సునీత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 25 (నిజం చెపుతాం)జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, న్యూ ఢిల్లీ దేశంలో ఉన్న స్థాయిలో వున్నా అన్ని కోర్టు లలో పెండింగ్ లో వున్నా కేసుల పరిష్కారం కొరకు మధ్యవర్తిత్వ ప్రత్యేక నియమావాలళిని రూపొందించి 01.07.2025 నుంచి మొదలుకొని 31.09.2025 వరకు 90 రోజుల పాటు ప్రత్యేక మధ్యవర్తిత్వ డ్రైవ్ ని నిర్వహించమని అన్ని రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థలను ఆదేశించటం జరిగిందని ఆ ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్రం, మరియు మీడియేషన్ కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ, హైకోర్టు, రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలను మరియు మండల న్యాయ సేవా సమితులను మధ్యవర్తిత్వ ప్రత్యేక డ్రైవ్ ని 01.07.2025 నుండి 31.09.2025 వరకు నిర్వహించమని ఆదేశించటం జరిగిందని వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వనపర్తి కోర్టులలో పెండింగ్ లో వున్నా కేసులను విభాగల వారీగా విభజించి వాటిలో మధ్యవర్తిత్వం కి అనుకూలంగా వున్నా 654 కేసులను గుర్తించడం జరిగిందని శ్రీమతి ఎం. ఆర్. సునీత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. మధ్యవర్తిత్వం అనేది ఇరుపక్షాలు వారి కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవటానికి మరియు వేగమంతమైన తక్కువ ఖర్చుతో కూడుకున్నదని, ఇందులో ఇరు వర్గాలకు విజయం వర్తిస్తుందని డాక్యుమెంట్స్ సుదీర్ఘ కోర్టు పోరాటాలు ఉండవని ఇరువర్గాలు మాత్రమే మాట్లాడుతారు కానీ వారి ప్రతినిధులు కారని, ఇరు పార్టీల సమ్మతితోనే పరిష్కారం జరుగుతుందని తెలియజేశారు. ఈ 90 రోజుల ప్రణాళికలో భాగంగా గుర్తించబడిన కేసులలో ఇరువర్గాలకు నోటీసులని పంపించి మధ్యవర్తిత్తుల ఎదుట హాజరు కమ్మని తెలియజేయడం జరుగుతుందని, కావున కక్షిదారులు ఈ మధ్యవర్తిత్వ ప్రత్యేక డ్రైవ్ ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. మధ్యవర్తిత్వం ద్వారా ఆమోదయోగయోగ్యమైన పరిష్కారానికి ఇరువర్గాలు అంగీకరించినట్లయితే ఆ సమ్మతిని రాతపూర్వకంగా రాసి సంబంధించిన కోర్టుకి పంపించి అక్కడ తీర్పు ఇచ్చే విధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ప్రయత్నం చేస్తుందని, దాని ద్వారా కోర్టులలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అవుతాయని తెలియజేశారు. అలాగే "90 రోజుల ప్రచారం దేశం కోసం మధ్యవర్తిత్వం" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రజని, సీనియర్ సివిల్ జడ్జ్, మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,వనపర్తి, శ్రీ కే కిరణ్ కుమార్, ప్రెసిడెంట్, బార్ అసోసియేషన్, వనపర్తి, కే వెంకటరమణ, జనరల్ సెక్రెటరీ బార్ అసోసియేషన్ వనపర్తి, కృష్ణయ్య, ఏ జి పి, ఇతర న్యాయవాదులు షాకీర్ హుస్సేన్, ధారా వెంకటేష్,శోభారాణి, రాజు నాయక్, చందర్ నాయక్, లీగల్ డిఫెన్స్ న్యాయవాదులు రఘు, శ్రీదేవి పాల్గొన్నారు.

# విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 25 (నిజం చెపుతాం)శుక్రవారం మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల సందర్శించారు.గ్రామానికి చెందిన సయ్యద్ గూడ్సా అనే వ్యక్తి విద్యార్థులకు అందరికీ ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ చేసేందుకు ముందుకు రాగా ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరై, వాటిని పంపిణీ చేసి దాతను అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోవడంతో మహేష్ అనే స్థానిక యువకుడు వ్యాయామ శిక్షణ ఇస్తుండడంతో అతన్ని కూడా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు పాఠశాలలో గొప్ప సదుపాయాలు ఉన్నాయని, పాఠశాల చాలా బాగుందని అభినందించారు. దాతలు సహకారంతో పాఠశాల అభివృద్ధి చేశారు కాబట్టి విద్యార్థులు కూడా బాగా చదువుకొని మంచి ఫలితాలు తెచ్చుకొని గొప్ప పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పి, మెలకువలు నేర్చుకొని పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు. దాతలు ఎంతో శ్రమించి పాఠశాలను ఈ విధంగా అభివృద్ధి చేశారు కనుక ఈ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. విద్యార్థులకు కావాల్సిన సామాగ్రిని అందించేందుకు ముందుకు వచ్చిన దాత గుడ్సా ను కలెక్టర్






అభినందించారు. పాఠశాలలో ఈ సంవత్సరం 100% విద్యార్థులు పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా వెనుకబడిన విద్యార్థులు ఉంటే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి సామర్థ్యాలను పెంపొందింప చేయాలన్నారు. విద్యార్థులు గణితంలో మెలుకువలు నేర్చుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారికి గణితంలో పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు.అంతకుముందు, పాఠశాలలో కంప్యూటర్ ఆధారంగా విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు.జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ గ్రామానికి చెందిన గుడ్సా, మహేష్ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యార్థులు కూడా దాతలు చేస్తున్న సహకారాన్ని గుర్తుపెట్టుకొని భవిష్యత్తులో తాము కూడా ఇతరులకు సహాయం చేయవలసిన సమయం వచ్చినప్పుడు తప్పనిసరిగా ముందుండాలని చెప్పారు.పాఠశాల ఆవరణలో మంచి మొక్కలు నాటి పరిశుభ్ర వాతావరణన్ని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను వింటూనే, వ్యక్తిగత పరిశుభ్రతను కూడా అలవర్చుకోవాలని గుర్తు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల పరిశుభ్రతను కూడా కాపాడుకోవాలన్నారు. విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేసిన దాతను ఎస్పీ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మోహన్, ఎంపిడివో, ఇతర ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- సర్వేయర్ల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 25 (నిజం చెపుతాం)పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.వనపర్తి జిల్లా నుండి 49 మంది వి.ఆర్. ఒ లు, వి.ఆర్. ఎ లు, 112 మంది సర్వేయర్ లు జులై 27న జరిగే పరీక్షలకు హాజరు కానున్నారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వనపర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను పరీక్ష కేంద్రంగా ఎంపిక చేశారు. వి.ఆర్. ఒ లు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహిస్తారు. అదే సర్వేయర్లకు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు తిరిగి 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని నిరంతర విద్యుత్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావడానికి వీలులేదని సూచించారు. అభ్యర్థులు ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు పరీక్షా కేంద్రంలో అనుమతించడం జరుగుతుందని 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతి లేదని తెలియజేశారు.

# విద్యార్థులకు కంప్యూటర్ (ఏఐ) తరగతులు

**- విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 25 (నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అయా సబ్జెక్టులపై పట్టు సాధించి భయం వదిలేస్తే ఇక జీవితంలో వెనుకంజ వేయరనే విషయాన్ని గ్రహించి ప్రాథమిక పాటశాల స్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచేందుకు సబ్జెక్టు పై అవగాహన పెంచి భయాన్ని పోగొట్టేందుకు ఆధునిక పద్ధతుల్లో డిజిటల్ విద్యను బోధిస్తున్నారు. దీనికితోడు ప్రస్తుతం తెలంగాణాలోని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య పెన్ (పి ఈ ఎన్) పర్మేనేంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ను కేటాయించడం గమనార్హం. ముందుగా పాటశాలలో 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులలో ఎవరైతే విద్యలో వెనుకబడి ఉన్నారో అలాంటివారిని గుర్తించి వారికి కంప్యుటర్ ద్వారా ఆర్టిఫిషియల్ (ఏ ఐ) విద్యను అందిస్తున్నారు. ఇందులో భాషా సబ్జెక్టులతో పాటు లెక్కల సబ్జెక్టు బోధించడం జరుగుతుంది. కంప్యూటర్ ముందు కూర్చునే విద్యార్థి ఏ విద్యార్థికి ఆ విద్యార్థి తన పెన్ నెంబరుతో లాగిన్ అయి సబ్జెక్టు ఎంపిక చేసుకుంటే కంపూటర్ విద్యా బోధనా ప్రారంభిస్తుంది. ముందుగ కంప్యూటర్ ఒక ప్రశ్నను సందిస్తుంది అది విద్యార్థి పరిష్కరిస్తే ముందుకు వెళ్లి మరో ప్రశ్నను సందిస్తుంది. ఒకవేళ ప్రషకు సమాధానం తప్పు చెప్పిన, లేదా విద్యార్థి చేయలేకపోయినా కంప్యూటర్ విద్యార్థికి అర్థమయ్యే విధంగా ఇంకా చిన్న ప్రశ్న





సందిస్తుంది విద్యార్థికి సులువుగా అర్థమయ్యే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. విద్యార్థి ఎంతవరకు నేర్చుకున్నాడో ఆటోమేటిక్ గా తదుపరి క్లాస్ కు నిక్షిప్తం చేసుకుంటుంది. తదుపరి క్లాస్ లో అక్కడి నుండి ప్రారంభిస్తుంది. దీనిద్వారా విద్యార్థికి సులువుగా అర్థం కావడమే కాకుండా విద్య పట్ల కంప్యూటర్ పరిజ్ఞానం పట్ల మంచి పట్టు సాధిస్తారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చొరవతో వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఉన్నత పాటశాలలు, ప్రాథమిక పాటశాలలు ఒకే చోట ఉన్న 23 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక మౌలిక సదుపాయాలతో కంప్యూటర్ ఆధారిత తరగతులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మూడో తరగతి నుంచి 5 తరగతి వరకు చదువుతున్న 471 మంది విద్యార్థులు ఆర్టిఫిషియల్ విద్యను రోజుకు 30 నిమిషాల పాటు ప్రత్యేక తరగతి ద్వారా నేర్చుకుంటున్నారు. దీని వల్ల విద్యార్థులు తక్కువ సమయంలోనే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతున్నారు. వారు క్లాస్‌రూమ్ లో మనోధైర్యంతో పాల్గొంటున్నారు. ముఖ్యంగా తనపట్ల తనకు నమ్మకాన్ని పెంపొందించుకొని చదువు పట్ల భయాన్ని దూరం చేసుకుంటున్నారు.ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వానికి విద్యా రంగంపై ఉన్న నిబద్ధతకు, ప్రత్యేక దృష్టికి ఉదాహరణగా నిలుస్తోంది.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాల అమలులో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విశేష పాత్ర పోషిస్తున్నారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రాథమిక పాటశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు కంప్యూటర్ శిక్షణ అందించి విద్యార్థులకు ప్రతిరోజూ ఎ.ఐ. విద్యా బోధన జరిగే విధంగా క్రమం తప్పకుండ పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యా అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 23 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఇంటర్నెట్, విద్యార్థులకు హెడ్ సెట్ ఇతర మౌలిక సదుపాయాల్నిఅందజేసి ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రగతిని గమనించిన తల్లిదండ్రులు ఈ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా చదవడంలో వెనుకబడిన తమ పిల్లలు ఇప్పుడు పాఠశాలలో ఆసక్తితో పాల్గొంటున్నారని చెబుతున్నారు. కంప్యూటర్ విద్య నేర్పిస్తుండటంతో గ్రామంలో ఇప్పటిదాక తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్న వారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా పోచమ్మ బోనాలు





**- అమ్మవారికి బోనాల సమర్పణ**

**- అమ్మవారి నృత్యాలతో మారుమోగిన జోగాపూర్**

చందుర్తి జూలై 25( నిజం న్యూస్):మండలం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు అమ్మవారి, పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నృత్యాలతో పిల్లలు గ్రామ ప్రధాన కూడలిల వద్ద నృత్యాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ ..... ఆషాడ మాసంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ పండగను దేవతకు ఒక ప్రతిరూపంగా భావిస్తారు. బోనం వండి అమ్మవారికి నైవేద్యం పెడతారు. మహిళలు కొత్త మట్టి, ఇత్తడి కుండలో పాలు బెల్లం బియ్యం కలిపి వండుతారు. దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ బోనాలను తలపై మోసుకొని దేవాలయంలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాలిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం అని వివరించారు. పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో బోనాలు నెత్తిన పెట్టి పోతరాజుల విన్యాసాలతో గ్రామంలోని ప్రధాన కూడలి వెంట పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. చిన్నప్పటినుండి మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి పాఠశాలలో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల కరస్పాండెంట్ సద్గుణ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు


బాపట్ల జిల్లా( నిజం చెపుతాం) పర్చూరులోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే కొండయ్య ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం నెహ్రూ కాలనీలో రూ.కోటితో నిర్మించిన పలు సిసి రోడ్లను ప్రారంభించిన మంత్రి పయ్యావుల కేశవ్.సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాగులపాలెంలో రూ.80 లక్షలతో నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించిన మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అనంతరం మార్కెట్ యార్డ్ లో జరిగిన బహిరంగ కార్యక్రమంలో సిఎంఆర్ ఆఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం, బహిరంగ సభలో మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు



జిల్లా అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నమెంట్లు నిర్వహణకు 19 లక్షల విరాళం..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 25:- ఆగస్టు నెలలో కాకినాడ క్రీడా మైదానం వేదికగా జరగనున్న జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్, ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహిణకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులు15 లక్షలు, కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలు 4 లక్షలు అందజేసాయి. ఈ మేరకు శుక్రవారం కాకినాడ కలెక్టరేట్లో అరబిందో ఫార్మా ఫౌండేషన్ జీఎం అడ్మిన్ ఎ శ్రీనివాసు, సీఎస్ఆర్ జీఎం డి సుధాకర్, ఆదిత్య విద్యాసంస్థల ప్రతినిధులు సుగుణ రెడ్డి, శృతి రెడ్డి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్కు చెక్కులను అందజేశారు. కాకినాడలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నమెంట్ల నిర్వహణకు సహకరించినందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్, ఆదిత్య విద్యాసంస్థల ప్రతినిధులకు ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ షాన్ మోహన్ అభినందనలు తెలియజేశారు...

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ద్వారా అత్యుత్తమ వైద్య సేవలు ప్రారంభం

కాకినాడ, జూలై 25 (నిజం ప్రతినిధి): కాకినాడలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉత్తమ సేవలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డా.చిట్ల కిరణ్ మాట్లాడుతూఅహోబిల, అమృత ఆసుపత్రులు మరియు సాయిభార్గవ లో వైద్యులకు ప్రజల కు ఎ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ) ద్వార మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించే దిశగా జూమ్ మై లైఫ్ కంపెనీ తో భాగస్వాములయ్యామని తెలిపారు. నేడు వైద్య రంగం లో ఎన్నో పెను మార్పులు చూస్తున్నామని, అమృత అహోబిల మరియు సాయిభార్గవ స్కానింగ్ లో జూమ్ మై లైఫ్ సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ద్వారా అత్యున్నత సాంకేతిక వైద్య ఆరోగ్య సేవలందించగలమని అన్నారు.డా.సుష్మ మాట్లాడుతూ ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ద్వారా తక్కువ సమయం లో ఎక్కువ మంది ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించగలమని తెలిపారు.దీని ద్వారా వైద్య చికిత్స కోసం ఒక సారి వచ్చిన వ్రక్తి కి వారికి సంబంధించిన ప్రతి ఆరోగ్య సమస్య ను ఎ ఐ ద్వార అత్యంత వేగంగా సమాచారం అందుతుందని,తద్వారా వైద్య




ప్రక్రియ వేగవంతమయ్యి ఫేషంట్ కి చికిత్స అందుతుందని అన్నారు.డా.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ,ఈ సాంకేతికత వలన ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ అందించగలమని తెలిపారు.ఈ కార్యక్రమం లో డా.చిట్ల రజని దీప, డా.అనూష ,డా.రాజ్ కుమార్ ,డా.చలం, డా విద్య, ఎ ఐ ,సి ఇ ఒ శ్రీపాద శ్రీనివాస్ ,డా.అడ్డాల సత్యనారాయణ,గ్లోబల్ ఆపరేషన్స్ ఉపాధ్యక్షులు హరిప్రసాద్, అనిత ,రఘు వంశీ తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ సిటీ ప్రెస్క్లబ్ లోగో ఆవిష్కరించిన కలెక్టర్...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 25 : - కాకినాడ సిటీ ప్రెస్క్లబ్ నూతనంగా రూపొందించిన " లోగో "ను జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి శుక్రవారం ఆయన ఛాంబరులో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రెస్క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు అడిగి తెలుసుకుని అభినందించారు.ఈసందర్భంగా అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి డి మోహన్ మాట్లాడుతూ సుమారు 133మంది సభ్యులు గల తమ కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.క్లబ్ రూపొందించిన లోగో ప్రతి సభ్యునికి అందిస్తామని, అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు తెలిసేలా గోడకు అంటిస్తామన్నారు.ఇటీవల జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించామని అన్నారు.త్వరలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అంజిబాబు, జాయింట్ సెక్రటరీ దడాల ఏడుకొండలు, వీధి




గోపీనాథ్, ఆకెళ్ళ శ్రీనివాస్,సురేష్ గుండు శ్రీనివాసరావు, కేసీసీ శ్రీనివాస్, స్వతంత్ర టీవీ శ్రీధర్, సిటీ కేబుల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసిన టీడీపీ ఎంపీల బృందం...

బాపట్ల (నిజం చెపుతాం)ఏపీకి యూరియా సరఫరాలో కొరతపై కేంద్రానికి లేఖ రాస్తూ జులై నెలకు కేంద్రం 1.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించింది ఈనెల 18 నాటికి 49,485 మెట్రిక్ టన్నుల యూరియానే వచ్చింది..మొత్తం 80,515 మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉంది 8.21 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సాగు మొదలైందని మంత్రి గారికి తెలిపి ఎరువుల కొరత లేకుండా చూడాలని సహచర ఎంపీ లతో కలిసి కోరిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్



# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ఠ భద్రత..





**-జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, జూలై 25 (నిజం ప్రతినిధి):ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ అసిస్టెంట్ సీఈఓ, రాష్ట్ర ఈవీఎం నోడల్ అధికారి పీ.తాతబ్బాయి, రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అసిస్టెంట్ సీఈవో, ఈవీఎం నోడల్ అధికారితో తనిఖీ చేశామన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.నా

# విభన్న ప్రతిభావంతులను, సామాజిక వెనుకబాటులో ఉన్న వారిని ఆదరించాలి...

**- జిల్లా కలెక్టర్ వెంకట మురళి**

బాపట్ల (నిజం చెపుతాం)సామాజిక వెనుకబాటులో ఉన్న ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల ద్వారా కలెక్టర్ కి విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. నిరాధారణ గురైన వారి పట్ల బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ చెప్పారు. సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలుగా ఉన్న ఎస్టీల హక్కులు సంరక్షించాలన్నారు.పి 4 అమలులో బంగారు కుటుంబాలను మార్గదర్శిలకు అనుసంధానించాలన్నారు. నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా పూర్తి చేసి అర్హులైన వారి పేర్లు మాత్రమే ఉంచాలన్నారు. మార్గదర్శీల సహాయం నేరుగా బంగారు కుటుంబాలకు చేరాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి చేయూతను అందించాలన్నారు. సహాయం ఎలా అందించాలో మార్గదర్శిలకు అవగాహన కల్పించాలన్నార. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన సంతృప్తి స్థాయిలో ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ సేవలన్నింటిపై నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తుందన్నారు. అధికారులు వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సూర్య ఘర్ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. సౌర శక్తిని




వినియోగించుకునేలా ప్రజలను చైతన్య పరచాలన్నరు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో మిగిలిన నగదును ప్రభుత్వానికి తక్షణమే తిరిగి చెల్లించాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. అలా చెల్లించకుండా ఉన్న వారికి తక్షణమే చార్జిమెమోలు జారీ చేయాలన్నారు. ఒకటో తేదీన ప్రారంభమయ్యే పింఛన్ పంపిణీ ప్రక్రియ సజావుగా సాగడానికి నగదు పంపిణీ సిబ్బందిని మ్యాపింగ్ చేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది బదిలీల ప్రక్రియ ముగియగానే డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు పింఛన్ పంపిణీ బాధ్యత కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు అనంతరం పి4 పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, ఇతర అధికారులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో తొలగించిన కార్మికుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి..!

రామగుండం జూలై 25, (నిజం న్యూస్)కలెక్టర్ కి ప్రత్యేక విజ్ఞప్తి చేసిన ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కడారి సునీల్....!గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను 4 లుగురిని తొలగించడాన్ని ఏ ఐ టి యు సి తీవ్రంగా ఖండిస్తుందని,వెంటనే తొలగించిన కార్మికుల్ని నలుగురిని విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ తొలగించడం వల్ల ఆ కార్మికులు వారి కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ..స్థానిక శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆర్డర్ పాస్ చేయాలని విజ్ఞప్తి చేశారు.కాంట్రాక్టు టెండర్ ముగిసిందనే సాకుతో కార్మికుల్ని తీసుకోవట్లేదని కాంట్రాక్టర్ ఉన్నా లేకున్నా టెండర్ వచ్చిన రాకున్నా కార్మికుల్ని తీసివేసే హక్కు ఎవరికీ లేదని ఉద్యోగ భద్రత కార్మికుల హక్కుని దాని కాపాడుకోవడానికి కార్మికులను ఐక్యం చేసి తొలగించిన కార్మికుల్ని విదులో తీసుకోకపోతే తీవ్ర ఆందోళనలు ఉధృతం చేయాల్సి వస్తుందని, కడారి సునీల్ తెలియజేశారు.కనీస వేతనాలు ఉద్యోగ భద్రత చట్టబద్ధ హక్కులకై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



# పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని ఏబీవీపి ర్యాలీ -రాస్తారోకో.



తొర్రూరు జూలై25 (నిజం చెప్పుతాం) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు విద్యా రంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది అని,విద్యా శాఖ కు సెపరేట్ గా మంత్రిని నియమించకుండా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే విద్యా శాఖ మంత్రి గా ఉండడం కూడా విద్యార్థుల పాలిట శాపంగా మారిందని,గత పన్నెండు ఏళ్ళుగా విద్యార్థులకు సక్రమంగా స్కాలర్ షిప్ లు విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని, రాష్ట్రంలో ఇప్పటికే ముప్పావు వంతు జూనియర్,డిగ్రీ కళాశాలు మూతపడ్డాయి అని,దీని కారణంగా లక్షలాదిమంది అర్హులైన లెక్చరర్స్ ఉపాధి లేక రోడ్డున పడ్డారు అని,గత ముఖ్య మంత్రి కేసిఆర్ అవలంబించిన విధానాలనే నేడు రేవంత్ రెడ్డి అవలంభిస్తూ విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 8300కోట్లరూపాయలను వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందే అవకాశం ఇవ్వాలని, స్కాలర్ షిప్ లు ప్రభుత్వాల భిక్ష కాదు -విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం గుర్తుంచుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, డీఈవో,ఎంఈవో పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో, హాస్టల్స్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపి భాద్యులను సస్పెండ్ చేయాలని ,విద్యా శాఖ మంత్రి ని వెంటనే నియమించి విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత కల్పించి విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి నాయకులు విశ్వాస్, సాయి, మహేష్, కార్తీక్,రవి, శ్రీకాంత్, జగన్, మదన్,బన్నీ, పూజిత, బిందు, నిహారిక, సాత్విక, శ్రీవాణి, హర్షిత, కావ్య, అనుష, శృతి, శ్రీజ, సహజ లతో పాటు 500మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు గోనయో ఫౌండేషన్ బహుమతి అందజేత



జడ్చర్ల జూలై25, (నిజం చెపుతాం) శుక్రవారం జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులకు ఎవరైతే పదవ తరగతి ఫలితాలలో మొదటి ర్యాంకు సాధించారో వాళ్లకు గోనయో ఫౌండేషన్ తరపున బహుమతి( కాలేజ్ బ్యాగు, భగవద్గీత) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్చర్ల మండల్ ఎంఈఓ మంజుల దేవి , రాజపూర్ మండల్ ఎంఈఓ సుధాకర్ గారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. గోనయో ఫౌండర్ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి తర్వాత ఇంటర్ మొదటి సంవత్సరంలో అడుగు పెడతారు కాబట్టి ఒక బ్యాగులి అలాగే విద్యార్థులకు జ్ఞానంతో పాటు నైతిక విలువలు కూడా అలవాటు కావాలని చిన్న ఆలోచనతో భగవద్గీతలి ఇవ్వడం జరిగింది. అలాగే ముందు ముందు కూడా ఇలాంటి ఎన్నో సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలకు గోనయో ఫౌండేషన్ శ్రీకారం చుట్టనుంది అని ఆయన ఈ సభా ముఖం ద్వారా చెప్పారు. ఈ కార్యక్రమంలో కోడుగల్, గంగాపురం, జడ్చర్ల ఉపాధ్యాయులు మరియు గోనయో సభ్యులు పాలెం సూరిబాబు గౌడు, ఏబీవీపీ నాయకులు హన్మగాళ్ల బాల్ రాజ్, సాంబశివరావు, హరీష్ గౌడు, మణికంఠ, నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



జడ్చర్ల జులై 25, (నిజం చెపుతాం)శుక్రవారం బిజెపి కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కలెక్టర్ కి తెలపడం జరిగింది లేనిచో రాష్ట్ర కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వివరించాము. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, మండల అధ్యక్షులు యాట రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, శేఖర్, ఎస్టి మోర్చా అధ్యక్షుడు మోహన్ నాయక్, యువ మోర్చా అధ్యక్షుడు పిట్టల నరేష్, వెంకట్ నర్స్, జిల్లా బిజెపి నాయకులు మరియు జడ్చర్ల మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పవిత్ర గ్రంథం లాంటిది




రామగుండం జూలై 25, (నిజం న్యూస్)లౌకికవాదాన్ని కూడా రక్షించుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉన్నది. %దీన్రా% పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుఇరికిల్ల రాజనర్సయ్య.రాజ్యాంగ ప్రవేశిక నుండి 'లౌకికవాదం' వంటి పదాలను తొలగించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని, అలాంటిదేమీ పరిశీలనలో లేదని నిన్న పార్లమెంటులో దేశ న్యాయశాఖ మంత్రి చేసిన ప్రకటన సముచితమైనది మరియు ప్రశంసనీయమైనదిగా బహుజన సమాజ్ పార్టీ తెలియజేస్తున్నది. అత్యంత గౌరవనీయుడైన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ రాజ్యాంగంలో అటువంటి అనుచిత మార్పు లేదా తారుమారుని పూర్తిగా వ్యతిరేకించే మరియు అటువంటి తప్పుడు డిమాండ్ల తలెత్తడం గురించి ఆందోళన చెందుతున్న మన పార్టీ బిఎస్‌పితో సహా దేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారందరికీ ఉపశమనం మరియు భరోసా ఇచ్చే శుభవార్త. ఏదేమైనా,మన దేశం భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం అని అందరికీ తెలుసు మరియు రాజ్యాంగం ద్వారా వైవిధ్యంలో ఏకత్వం యొక్క ప్రత్యేకత ప్రపంచవ్యాప్తంగా దాని ప్రత్యేక గుర్తింపు.బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అన్ని మతాల ప్రజలకు సమాన గౌరవం మరియు సమానత్వ సామాజిక వ్యవస్థ మొదలైన వాటికి సమాన గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో రాజ్యాంగాన్ని రాశారు మరియు దీని యొక్క సంగ్రహావలోకనం రాజ్యాంగంలోని ప్రతి అడుగులోనూ కనిపిస్తుందిరాజ్యాంగంపై తాజా వివాదానికి సంబంధించి రాజ్యాంగ పవిత్ర ఉద్దేశ్యానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది.ఇది మంచి విషయముగా బహుజన్ సమాజ్ పార్టీ అభిప్రాయపడుతున్నది,ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోకుండా, చింతించకుండా తన వైఖరిని కొనసాగించాలని దేశం కూడా అదే కోరుకుంటుందని, ఆశిస్తుందని బహుజన సమాజ్ పార్టీ అభిప్రాయ పడుతున్నది.

# 108 ఈ ఎం ఈ లక్ష్మణ్ గారికి ఘన వీడ్కోలు సభ






## - ముఖ్య అతిథి గ పాల్గొన్న ఖమ్మం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్

నర్సంపేట ప్రతినిధి జులై 25(నిజం న్యూస్)వరంగల్ జిల్లా రాష్ట్రంలోని 108 ఎమర్జెన్సీ సేవలలో విశేష సేవలందించిన ఈ ఎం ఈ లక్ష్మణ్ సార్ గారికి ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. ఆయన పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి 108 సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం క్లస్టర్ 108 ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివ కుమార్ గారు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఈ ఎం ఈ బత్తిని మహేష్ గారు పాల్గొన్నారు. వీరు లక్ష్మణ్ సార్ తో కలిసి చేసిన సేవా కాలాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన సమర్థత, సేవాభావం, మరియు మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. ఈ వేడుకలో పీఎంలు, ఈఎంఈలు, ఈ ఎం టి లు, పైలట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "లక్ష్మణ్ గారు ఓ నిజమైన సేవాదికారి. ఆయన నైపుణ్యం, అనుభవం ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచింది" అని అన్నారు. సన్మాన కార్యక్రమంతో పాటు, సహచరులతో కలిసి ఉన్న స్మృతిచిత్రాలు, అనుభవాలు పంచుకున్న సందర్భంగా సభ ఆనందంగా సాగింది. చివరగా, అందరి తరపున లక్ష్మణ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గళ్ళంతైనా వ్యక్తి మృతదేహం 3రోజులకు లభ్యం



కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 25(నిజం న్యూస్) మండలానికి చెందిన నరేష్ అనే యువకుడు రెండు రోజుల క్రితం వాగులో చేపల వేటకు వెళ్లి గల్లంతైన ఘటన అందరినీ కలిచివేసింది. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు, స్థానికుల ఆక్రందనల మధ్య అధికారులు రెండు రోజులుగా గాలింపు చర్యలు కొనసాగించారు. అయితే శుక్రవారం గల్లంతైన ప్రదేశానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పంట పొలాల్లో ఆగబోయిన నరేష్ మృతదేహం 48 గంటల తర్వాత కనిపించడం హృదయవిదారకంగా మారింది. మృతదేహం చూసిన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విలపించగా గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండల అధికారులు తహశీల్దార్ రాజు, ఎస్సై రవి కుమార్, ఎంపీడీఓ రోజారాణి మండల ప్రజలకు వాగులు పొంగిపొర్లుతున్నప్పుడు వర్షాకాలం నేపథ్యంలో వాగుల్లో చేపల వేటకు వెళ్ళొద్దని, ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశాలున్నాయని అధికారులు హెచ్చరించారు.

# ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలపై, యూఎస్పిసి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు విజ్ఞప్తి.




గార్ల, జూలై 25, నిజం న్యూస్:- ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి ఆధ్వర్యంలో గార్ల తాహసిల్దార్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. అన్ని క్యాడర్లో బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ ను తక్షణమే విడుదల చేయాలి. జి హెచ్ ఎం,ఎ ఎస్ , పిఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి. జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పండిట్ , పీఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే ప్రమోషన్ కల్పించాలి. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని తదితర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారని కోరారు. ఈ కార్యక్రమానికి యూఎస్పిసి నాయకులు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సంతు ,బాలాజీ, సుందర్, నరసింహస్వామి, మోకాల రాంచంద్రు,వీరస్వామి, వెంకన్న, యాకయ్య, సతీష్, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ చట్టాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి

## %-%తొర్రూరులో నిరసన తెలిపిన పెన్షనర్లు




తొర్రూరు జూలై25 (నిజం చెప్పుతాం)కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువస్తున్న కొత్త పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ తొర్రూర్ మండల అధ్యక్షులు పి.రాజయ్య, ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటాచారి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జాతీయ రహదారిపై మానవహారం చేపట్టి నూతన చట్టం పై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ అనేది సామాజిక భద్రతా పథకమని , శ్రమనే పెట్టుబడిగా పెట్టి జీతంతో కడుపు నింపుకొనే ఉద్యోగులు వయసు పైపడటం వల్ల ఉద్యోగ విరమణ చేసిన తర్వాత పేదరికంలోకి వెళ్లిపోకుండా కాపాడేదన్నారు. పెన్షనర్లను పదవీ విరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం అసమంజసమని పేర్కొన్నారు. పెన్షనర్లకు వ్యతిరేకంగా ప్రధాని పార్లమెంట్ లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక బిల్లును ప్రవేశపెట్టారని,దీని ద్వారా కొత్త పీఆర్ సీ, డి ఏ ప్రయోజనాలు పెన్షనర్లకు లేకుండా పోతున్నాయన్నారు. 2026 జనవరి 1 నుంచి కొత్త చట్టం అమల్లోకి రావడం వల్ల ఇప్పుడున్న పెన్షనర్లకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం ఉండబోదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సీనియర్ పెన్షనర్లకు తక్కువ పెన్షన్, జూనియర్లకు ఎక్కువ పెన్షన్ వచ్చే ప్రమాదం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత నిర్ణయాలను మానుకొని, పెన్షనర్లకు అండగా ఆర్థిక లబ్ది చేకూర్చే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సిఐటియు నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఎండి అమీర్, సురేష్ బాబులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బందు నారాయణ, మండల కోశాధికారి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, భిక్షాజీ, నాయకులు మనోహర్ రాజు, బిక్షపతి, చంద్రశేఖరాచారి, చంద సాయిలు, ప్రేమ్ సింగ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ మరియు అభిమానుల

## - ఆధ్వర్యంలో స్వర్గీయ ఎర్ర సత్యం అన్న 68 వ జయంతి ఘనంగా నిర్వహించారులి .



జడ్చర్ల జులై 25, (నిజం చెపుతాం) స్వర్గీయ ఎర్ర సత్యం 68వ జయంతి సందర్భంగా జడ్చర్ల మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ మరియు అభిమానుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎర్ర సత్యం అనగానే మొదటగా గుర్తొచ్చేది పేద ప్రజల గుండె అని , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరుందిన ఆయన సేవలు మాత్రం నేటికీ వివిధ రూపాలలో నిరుపేదలలో కనబడుతుందని , సత్యమన్న ఆశయాలను వివిధ తరతరాలకు తెలియజేస్తూ నెరవేర్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు.

# నర్సంపేటలో స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యశాల

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 25(నిజం న్యూస్) నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ గారి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎక్స్ జెడ్పి వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై ఆయన విలువైన సూచనలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జూలూరు వెంకటేశ్వర్లు, వెల్దండి మార్కండేయ, గాదగోని అనిల్, మండల ప్రధాన కార్యదర్శులు బట్టు మదన్, తలపెల్లి రాము, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ అముందల రమేష్, ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్, మండల ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.నా

# మహబూబాబాద్ లో ముస్లిం, బిసి, ఎస్సి, ఎస్టీల భూములకు రక్షణ లేకుండా పోయింది



**- కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందా?. భూకబ్జాదారుల పక్షాన ఉంటుందా?. మహబూబాబాద్ ప్రాంత కాంగ్రెస్ నాయకులను సూటిగా ప్రశ్నించిన అహమ్మద్ ఖాన్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ**

**- మహబూబాబాద్ ప్రాంత కాంగ్రెస్ నాయకులకుబహిరంగ లేఖ.**

**- మహ-బాద్ పార్లమెంటు సభ్యులు,**

**- మహ-బాద్ శాసనసభ్యులు ,**

**- మహ-బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల గారలకు ,**

**- కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందా? భూకబ్జాదారుల పక్షాన ఉంటుందా?- మహబూబాబాద్ లో గత ప్రభుత్వ హయాంలో ముస్లిం,బీసీ,ఎస్సీ,ఎస్టీల భూములకు రక్షణ లేకుండా పోయిందన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, తమపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహబూబాబాద్ లో కాంగ్రెస్ నాయకులు చేస్తున్నదేమిటి?.**

మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, జూలై 25, (నిజం చెబుతాం న్యూస్)తెలంగాణలో ముఖ్యంగా మహబూబాబాద్ లో పదేళ్లపాటు రౌడీ రాజ్యం నడిచిందని, ఆ రాజ్యం పోవాలంటే తమను,తమ పార్టీని గెలిపించాలనికాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూ కబ్జాలలో భూములు కోల్పోయిన మధ్య, పేద తరగతి వారికి, వారి భూములనుతిరిగిఇప్పిస్తామని,అలాగే కబ్జాలు చేసిన ప్రభుత్వ భూమిని, ప్రభుత్వానికిఅప్పచెబుతామని ప్రతిరోజు ఎన్నికల్లో వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలనునమ్మి,మహబూబాబాద్ లోని జనమంతా కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడంతో పాటు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి పూర్తి మద్దతు ఇచ్చారు అని అహ్మద్ ఖాన్ అన్నారు. మహబూబాబాద్ నుండి పార్లమెంట్ సభ్యుడ్ని సైతం ఢిల్లీలో కూర్చోబెట్టే విధంగా ఓట్లు వేశారు.మీ పార్టీని,మిమ్ములను అధికారంలోకి తీసుకు రావడానికి కారణం,గత పదేళ్ళుగా మహబూబాబాద్ లో భూకబ్జాలు పెరిగిపోవడం, మహబూబాబాద్ లోని ప్రభుత్వవ్యవస్థలన్నీభూకబ్జాదారులకే సహాయసహాకారాలు అందించడంతో, ప్రజలు విసిగి, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు తమ తమ కోల్పోయిన భూములను తిరిగి రావాలంటే కొత్త నాయకత్వం కావాలని గెలిపించడం జరిగింది. మళ్లీ అదే పార్టీ,ఆ నాయకులే అధికారంలోకి వస్తే పేదవాళ్ల భూములకు రక్షణ ఉండదని, భూకబ్జాల నుండి కాంగ్రెస్ పార్టీ రక్షిస్తుందని మీరు వాగ్దానం చేయడంతో,ప్రజలు నమ్మి కోటిఆశలతో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది.కానీ, ప్రస్తుతం మహబూబాబాద్ లో కాంగ్రెస్ పార్టీ వల్లజరుగుతున్నదేమిటి? గత పదిఏళ్ల పాటు భూ కబ్జాలకుపాల్పడిన రౌడీల,గుండాల ద్వారా తమభూములను కోల్పోయి, తిరిగి పూర్తిస్థాయిలో పోరాడి వాళ్ల నుండి తమ ఆస్తులనుపి తాము స్వాధీనం చేసుకునే దిశగా ప్రయత్నిస్తున్నపి నాలాంటి పేదవాళ్లను అణగ దొక్కాలని ప్రయత్నిస్తున్న మహబూబాబాద్ కాంగ్రెస్ నాయకులు ఎవరు? అని అహ్మద్ ఖాన్ ప్రశ్నించార గత ప్రభుత్వంలో, పార్టీ నాయకుల అండతో భూకబ్జాలు చేసిన భూకబ్జాదాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలవడం ఎంతవరకు సమంజసం? ఇదేనా మహబూబాద్ ప్రజలు ఆశించిన మార్పు?, 50 ఏళ్లుగాఉన్న మా 1:34 ఎకరాల సర్వే నెంబరు 448పట్టాభూమిని 447 సర్వే నెంబర్ తో నాలా కన్వర్షన్ చేసుకొని, 448 మా భూమిలో ప్లాట్లు చేసి విక్రయించిన భూకబ్జా దారులకు పోలీస్ స్టేషన్లో కేసు లేకుండా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, ఎవరు? వారిపై అగ్రశ్రేణి నాయకులు చర్యలు తీసుకోరా? తెలంగాణ అంతటా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ముస్లింలు కృషిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువస్తే,ఆ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు,వాళ్ల చెంచాలు గత అయిదు రోజుల క్రితం నేను మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో "క్రిమినల్ కేసు"గురించి ఫిర్యాదు చేస్తే, నాలుగు రోజుల తర్వాతఇది "క్రిమినల్ కేసు" కాదు,"సివిల్ కేసు" అంటూ భూకబ్జాదారులపై కేసు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నకాంగ్రెస్ నాయకులు ఎవరు? మా భూమిలో తప్పుడు డాక్యుమెంట్లతో తప్పుడు సర్వే నెంబర్ చూపించి, భూమి అమ్మిన భూకబ్జాదారులకు కాంగ్రెస్ నాయకులు ఎవరు,ఎందుకు?అండగా నిలుస్తున్నారా? గత ప్రభుత్వ హయాంలో మహబూబాబాద్ లో 20 నుంచి 30 మంది భూకబ్జాదారులు ఉండి, పేదల భూములను, ప్రభుత్వ భూములనుఆక్రమించుకొని అమ్ముకుంటే, మీ ప్రభుత్వం వచ్చి 20 నెలలు కావస్తున్నా, ఒక్కరిపై కూడా కేసు నమోదు కాలేదు. నాలాంటి వాళ్లు ధైర్యం చేసి కేసులు పెడతా ఉంటే, ఆ కేసుల నుంచి భూకబ్జాదారులను తప్పించడం ఎంతవరకు సమంజసం? ,గతంలో"ఆ పార్టీ" హయంలో భూకబ్జాలు చేసి, ప్రస్తుతం"ఈ పార్టీ" హయాంలో కేసుల నుండి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్న భూకబ్జాదారులను బాహాటంగా, చాటుమాటుగా దగ్గరికి రానివ్వకండి.తమ కష్టార్జితంతో రూపాయి రూపాయి కూడ బెట్టి అక్కడ ప్లాట్లు కొన్న అమాయకులను కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది న్యాయమా?అన్యాయమా? ఆలోచించండి. కేసుల నుండి భూకబ్జా దారులను రక్షించే ప్రయత్నాలు ఎవరు చేస్తున్నారో మీ పార్టీలోని పై నాయకులే, పెద్దలే పసిగట్టి వాళ్లపై చర్యలు తీసుకుంటారా? లేక, పెద్ద నాయకులు తప్పు చేసి ఉంటే సరిదిద్దుకుంటారా? ఆలోచించండి.మాకు న్యాయం కావాలని త్వరలోనే జిల్లా ఎస్పీ ని కలిసి, భూ కబ్జాదారులపై ఫిర్యాదు చేయడం జరుగుతోంది. దయచేసి కాంగ్రెస్ నాయకుల్లారా! లక్ష, రెండు లక్షల కోసంభూకబ్జాదారులను రక్షించే ప్రయత్నాలు చేయకండి. కోట్లాది రూపాయలపేదవాళ్ల భూములను దోచుకున్న కబ్జాదారులను చేరదీయకండి.మహబూబాబాద్ లోని పేద ప్రజలు మిమ్మల్ని గెలిపించింది, మీ ప్రభుత్వాన్ని ఏర్పాటుకు కారణమైంది పేదవాళ్ళను రక్షించమని, భూకబ్జాదారులను రక్షించమని కాదు, ఈ విషయం గ్రహించండి.కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ అంతటా ముస్లింలు ప్రస్తుతం పశ్చాత్తాప పడుతున్నారు. దాన్ని తిరుగుబాటుగామార్చకండి. పేదవాళ్ల ఆశలను వమ్ము చేయకండి.

# అధికారులు లేక మూగబోతున్న మానుకోట తహసిల్దార్ కార్యాలయం

**- భూభారతి పేరుతో డ్యూటీలకు డుమ్మా కొడుతున్న అధికారులు**

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**- కలెక్టర్ ఆర్డిఓ లు తాసిల్దార్ కార్యాలయం పై నజర్ పెట్టాలని డిమాండ్**

**- బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**




మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 25 (నిజం న్యూస్)మహబూబాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ ఐ, సీనియర్ అసిస్టెంట్, గిర్దావార్ తోపాటు సెక్షన్ ఆఫీసర్లు లేకపోవడంతో తహసిల్దార్ కార్యాలయం వెలవెలబోతుంది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ దాదాపుగా గత 10 రోజుల క్రితం నుండి మానుకోట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయానికి సంబంధించిన అధికారులు లేకపోవడంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా వర్షాకాలం పనుల సీజన్లో తమ పనులను వదిలిపెట్టి రైతులు తమ పనుల కోసం సర్టిఫికెట్ల కోసం రిజిస్ట్రేషన్ కోసం తాసిల్దార్ కార్యాలయానికి వస్తే ఏ ఒక్క అధికారి కనిపించగా వారి అడ్రస్ తెలియక ఉదయం వస్తే సాయంత్రం వరకు అధికారుల కోసం పడి కాపులు గాయాల్సివస్తుంది. అయినా కూడా అధికారులు తాసిల్దార్ కార్యాలయానికి రావడం లేదన్నారు. భూభారతి పేరుతో తాసిల్దార్ కార్యాలయ ఉద్యోగులు డ్యూటీ కి డుమ్మా కొడుతూ సమయపాలన పాటించకుండా తమ సొంత పనులు చేసుకుంటున్నారని అన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ స్పందించి వెంటనే తహసిల్దార్ కార్యాలయ సంబంధిత అధికారులను అందుబాటులో ఉండే విధంగా చూసి ప్రజల సమస్యలను సత్వర పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్, చాంప్లా నాయక్, మల్సూర్ నాయక్, అంజద్ కమ్లి, విజయ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో మమ్మురంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు





**- యూరియా ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు**

**- స్టాక్ ఉన్న విక్రయించకుంటే లైసెన్సుల రద్దు**

మహబూబాబాద్,జులై,25, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్ )శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ( 18 )మండలాలలో ఉన్నటువంటి ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్నటువంటి వ్యవసాయ ఫర్టిలైజర్స్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల విస్తరణ అధికారులు సంబంధిత సిబ్బంది అందరూ కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు, రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయకుంటే వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు,ప్రస్తుత సీజన్ అనుగుణంగా జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు,ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు, కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన మంచి విత్తనాలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఫర్టిలైజర్స్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు.

# బిరుదు సుశీల ను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

రామగుండం జూలై 24 (నిజం న్యూస్) స్వర్గీయ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీమణి సుశీల ఇటీవల ఇంట్లో ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో గాయలకు గురై ..హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిరుదు సుశీలను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు.ప్రమాదం ఎలా జరిగిందని,బిరుదు కృష్ణ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు,ఎమ్మెల్యే విజయరమణారావు వెంట మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ పలువురు నాయకులు ఉన్నారు.



# సుగుణాకర్,భాస్కర్ ల ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి


రామగుండం జూలై 25, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సాదుల సుగుణాకర్ ను,జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో..కన్వీనర్ గా నియామకం అయినా..కొమురవెల్లి భాస్కర్ లను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభినందిస్తూ..శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టి కి తీసుకువచ్చి,వాటిని పరిష్కరించే విషయంలో.. ముందుంటారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో దాసరి మనోహర్ రెడ్డి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# జోరుగా ఇసుక అక్రమ రవాణా

జడ్చర్ల జులై 25, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణంలోని రాత్రివేళల్లో యథేచ్చాగా ఇసుక అక్రమ రవాణా సాగుతుంది రాత్రి అయ్యిందంటే చాలు ట్రాక్టర్లు పోటాపోటీగా ఇసుకను తరలిస్తున్నాయి అక్రమ రవాణా సాగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు జడ్చర్లలో ట్రాక్టర్ ఇసుక ను 4500 నుంచి 5000 వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు రాత్రివేళ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు అతివేగంతో వెళ్తున్నాయి ఇప్పటికైనా రెవెన్యూ పోలీసు అధికారులు అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమంగా తరలించడం నేరమని చెప్పిన



నిబంధనలకు విరుద్ధంగా ఇసుకని తరలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అక్రమ రవాణా నిత్య కృత్యంగా మారింది ఇసుకను ప్రభుత్వ అనుమతులు లేకుండానే రవాణా చేస్తున్నారు జడ్చర్ల లోని ఒక ఇంటి ముందు డంపు చేయడం జరిగింది ఈ విషయంపై నిజం చెపుతాం పత్రికా ప్రతినిధి స్థానిక ఎమ్మార్వో నర్సింగరావును సంప్రదించగా ఇసుక రవాణాకు ఎటువంటి అధికారిక పర్మిషన్ లేదని వెల్లడించారు చెరువుకుంటలల్ల మొరం తీయడం కూడ ఎలాంటి పర్మిషన్ లేదని తెలిపారు పర్మిషన్ లేకుండా తవ్వడం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నిఘా పెట్టాలని ప్రజల యొక్క ఆవేదన ఇంత జరిగినా కానీ నామ మాత్రమేనా లేక అధికారులు కుమ్మక్క అని ప్రజల ఆవేదన

# అంబులెన్స్‌లపై ఆకస్మిక తనిఖీ

**- ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి ఖమ్మం క్లస్టర్ 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్**



మహబూబాబాద్, జులై, 25,టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం 108, 102 మరియు పార్థీవ వాహనాల ను ఖమ్మం క్లస్టర్ 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా ఆయన అన్ని వాహనాల్లో రికార్డులు, మెడికల్ ఎక్విప్మెంట్, డ్రైవింగ్ లాగ్‌లు, సంరక్షణ విధానాలు తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం స్టాఫ్‌కు అవసరమైన సూచనలు చేశారు. ప్రజల ఫోన్ కాల్స్‌కు సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉందని, అత్యవసర సమయంలో ఏవిధమైన అలసత్వం సహించదగినది కాదని ఆయన హెచ్చరించారు.ఈ తనిఖీల్లో మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్, పలువురు పైలట్లు, ఈ ఎం టి లు పాల్గొన్నారు.

# 48 వారాల పాటు, దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






రామగుండం జులై 25, (నిజం న్యూస్)శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో 48 వారాల పాటు దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న ఇన్ పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. 2023-24 సంవత్సరానికి గాను, దేశీ శిక్షణ కార్యక్రమంలో ఒక్కో బ్యాచ్ లో 40 మల్లీ చొప్పున రెండు బ్యాచ్ లలో 80 మంది ఇన్ పుట్ డీలర్లకు మార్చి 15,2024న,శిక్షణ ప్రారంభమైందని అన్నారు. 48 వారాలపాటు, అందించిన శిక్షణ కార్యక్రమంలో..ఇన్ పుట్ డీలర్లకు 40 వారాల పాటు,తరగతి గదిలో థియరీ నేర్పించడం,8 వారాల పాటు క్షేత్ర స్థాయి సందర్శనలు కోర్సులో భాగంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఫైనల్ పరీక్ష మార్కుల ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన,అభ్యర్థులకు నేడు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,ఇన్ పుట్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.వా

# తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండల నూతన అధ్యక్షుడుగా చింత వెంకన్న

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 25 నిజం న్యూస్ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, చుక్క అశోక్ రాష్ట్ర కార్యదర్శి, ముఖ్యఅతిథిగా విచ్చేసి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ( మరిపెడ మండలంనూతన మండల కమిటీని నియమించడం జరిగింది)తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండలం నూతన మండల అధ్యక్షులు చింత వెంకన్న, ఉపాధ్యక్షులు గంగుల వెంకటేష్, కార్యదర్శి తప్పెట్ల సురేష్ ,కోశాధికారి భాష్పంగు వెంకన్న, సహాయ కార్యదర్శి భాష్పాంగ్ సోమన్న,రాష్ట్ర నాయకులు జిన్నా లచ్చయ్య, ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం తొర్రూర్ మండల జర్నలిస్టులు, నరసింహులపేట మండల జర్నలిస్టులు,




పెద్దవంగర జర్నలిస్టులు, ఇతర మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు అనంతరం తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఇన్వెస్టిచర్ సెర్మోనీ వేడుకలు






**- ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 25 ( నిజం చెపుతాం ) ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ముందుగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజలన చేసి ఇన్వెస్టిచర్ సెర్మోనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, నియామక పత్రాలను అందించారు. ఈ సందర్బంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఆధునిక విధానంలో బోధన చేపడుతూ విద్యారంగంలో రానిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు బాల్యం నుండే చదువుతో పాటు ఆటపాటలు, సోషల్ సర్వీస్, సంస్కృతిక కార్యక్రమాలతో పాటు నాయకత్వ భోదనలు అవసరమని అన్నారు. అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ ప్రతిభగల పౌరులుగా ఎదుగుతారని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసెఫ్ పసల లుకాస్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

తొర్రూరు జూలై25 (నిజం చెప్పుతాం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి ఇల్లు నిర్మాణ పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాలు మేరకు మున్సిపాలిటీలోని 5వ వార్డులోని లబ్ధిదారులు ధరావత్ పద్మ రవి ఇల్లు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వకుండా మోసగించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రాము, తొర్రూరు మాజీ సర్పంచ్ ధారావత్ రాజేష్ నాయక్, వార్డు అధ్యక్షుడు ధారావత్ దేవేందర్,కాంగ్రెస్ నాయకులు ధరావత్ సోమన్న,భూక్య హేమంత్ నాయక్, భూక్య శ్రీనివాస్, ధరావత్ నెహ్రు,తారా సింగ్,భూక్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల దరఖాస్తులకి ఆహ్వానం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 25 (నిజం చెపుతాం)ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ బి.ఏ / బి.కాం/ బి.ఎస్సీ లో చేరుటకు స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. ఈ స్పెషల్ ఫేజ్ లో ఇంతవరకు దోస్తు రిజిస్ట్రేషన్ చేసుకోనటువంటి అభ్యర్థులకు చివరి అవకాశం ఇవ్వడం జరిగింది. అర్హత గలవారు ఈనెల 25 నుండి 31 తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకునే అవకాశం ఉందని, అలాగే ఈ ఫేజ్ లో లోకల్ నాన్ లోకల్ అభ్యర్థులకు కూడా అవకాశం ఇవ్వడం జరిగిందని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ జల్దా విశ్వనాథ్ కుమార్ తెలిపారు. కావున ఇంతవరకు డిగ్రీలో అప్లై చేయనటువంటి విద్యార్థులకు, ఏ కళాశాలలో కూడా ఇంతవరకు జాయిన్ కానటువంటి




విద్యార్థులకు మరియు నాన్ లోకల్ అభ్యర్థులకు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డా.కె. విజయ్ కుమార్ తెలిపారు.

# భక్త జన సందోహం మధ్య అఖండ జ్యోతి కార్యక్రమం





**- వైభావంగా శబరి మాత అఖండ జ్యోతి కార్యక్రమం**
**- జిల్లా నలుమూలల నుండి తరలి వచ్చిన శబరి మాత భక్తులు**
**- పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ మంత్రి జోగు రామన్న**

తలమడుగు జులై 25( నిజం చెపుతాం ప్రతినిధి ): కాజ్జర్ల గ్రామం లో ని శ్రీ శబరి మాత ఆలయం లో అఖండ జ్యోతి కార్యక్రమం నిర్వహించారు అమ్మ భక్తుల రాక తో కాజ్జర్ల గ్రామం కిక్కిరిసి పోయింది గ్రామం ఆధ్యాత్మిక శోభ ను సంతరించుకుంది అఖండ జ్యోతి దర్శనం కొరకు జిల్లా నలుమూలల నుండి భక్తులు బారులు తీరారు అఖండ జ్యోతి ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక పండగ వాతావరణం లో దివ్యమైన అఖండ జ్యోతి ని దర్శించుకోవడం భాగ్యం అని ప్రజలందరూ కలసి మెలసి నెల రోజుల పాటు ఈ అఖండ జ్యోతి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని ప్రజలు భక్తి మార్గం అలవార్చుకొని ప్రశాంతమైన వాతావరణం లో జీవనం సాగించాలని అన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో నాయకులు తోట వెంకటేష్ పిడుగు అభిరామ్ రెడ్డి కేదారిశ్వర్ రెడ్డి మెట్టె కిరణ్ కుమార్ అగ్గిమల్ల గణేష్ శబరి మాత ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త పర్యటన

**- భగత్ సింగ్ నగర్ వాసులతో కలిసి పాల్గొన్న రచ్చ కిషన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 25 (నిజం చెపుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో మేడిపల్లి భగత్ సింగ్ నగర్ కాలనీలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త పర్యటించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్, మేడిపల్లి మండల తహసీల్దార్ హసీనా తో కలిసి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారితో మాట్లాడారు.ప్రభుత్వం వారికి సర్వేనెంబర్= 48, 5 ఎకరాల స్థలంలో వేసినటువంటి గుడిసె వాసులకు జీ ప్లస్ టూ ప్రకారం ఇండ్లు నిర్మించి మోడరన్ కాలనీ గా తీర్చిదిద్దానున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. కానీ అక్కడ నివాసులు ఆవిధంగా నిర్మాణానికి ఒప్పుకోలేదు. తమకు 60 గజాలు పట్టా ఇచ్చి, అందులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తమకు అదిశగా తమకు ప్రభుత్వం నుండి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నివాసులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మీ ప్రతిపాదనను ప్రభుత్వానికి



తెలియజేస్తానని తెలిపి అక్కడినుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి బి బాలరాజ్ కాలనీవాసులు నాగరాజు ఇస్తారి సోమరాజు సిహెచ్ మాధవి మహాలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అధికారులు ఆధ్వర్యంలో 100 ప్రణాళిక కార్యక్రమం





హుజూర్ నగర్ జులై 25 నిజం చెపుతాం న్యూస్ పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ 100 రోజుల ప్రణాళిక లో భాగముగా అనగా స్థానిక 1వ వార్డు దద్దనల చెరువు నందు ఉన్న ఎన్ ఎస్ పికెనాల్ ద్వారా వచ్చే పంట కాలువను చైన్ జెసిబి సహాయంతో పూడిక తీయటం జరిగినది గతంలో వరద వలన కలిగిన ముప్పు తలెత్తకుండా ప్రస్తుత ఉన్న వర్షాభావ దృష్ట్యా ముందస్తుగా పూడిక తీసివేత చర్యలు గైకొనటం జరిగినది ఇట్టి కార్యక్రమములో శ్రీయుత కమీషనర్ కె శ్రీనివాస్ రెడ్డి శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీ ఎం .అశోక్ వార్డు ఆఫీసర్లు మరియు దద్దనల చెరువు ప్రాంతంలో నివసించు ప్రజలు పాల్గొన్నారు

# నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూలై 25(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపునిండా సన్న బియ్యం పెట్టాలన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని 10 సంవత్సరాల యువతి యువకులకు వివాహం జరిగి వారికి పిల్లలు పుట్టి పెద్దగా అయిన ఇప్పటివరకు రేషన్ కార్డు లను ఇవ్వలేదని కనీసం వారి పిల్లల పేర్లను కూడా రేషన్ కార్డులో చేర్చడానికి కూడా బిఆర్ఎస్ మరియు మాజీ ముఖ్యమంత్రి అవకాశం కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ ఒకటిన్నర సంవత్సర కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను హాలో లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డులు ప్రజలకు అందించమని మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు రేషన్ కార్డు లు అందుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు మనూర్ మండలనికి నూతన రేషన్ కార్డులు మొత్తం 324 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా కొంతమంది అప్లై చేసుకున్న వారికి కూడా త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉన్నతాధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మాజీ ఎంపీపీ తమ స్థలాలను ఆక్రమించిందని గ్రామస్తుల ఆందోళన

కోదాడ,జులై25( నిజం చెపుతాం) కోదాడ మండలము గుడిబండ గ్రామంలో శుక్రవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది.మాజీ ఎంపీపీ కవితా రెడ్డి తమ స్థలాలను ఆక్రమించిందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.కోర్టు స్టే ఆర్డర్ ను కూడా మాజీ ఎంపీపీ లెక్క చేయడం లేదని ఆరోపిస్తున్నారు.ఆగ్రహంతో ఆందోళన కారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత రెడ్డి ఇంటి గేటు తాళాలు పగలగొట్టారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివాదం సద్దుమనేందుకు యత్నించారు.దాంతో పోలీసులతో కవితా రెడ్డి వాగ్వాదానికి దిగారు.దీంతో



ఆందోళనకారులు అక్రమంగా ఆక్రమించిన స్థలాలను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన ఉధృతం చేస్తున్నారు.అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూ కబ్జాలకు పాల్పడిందని కవితపై విమర్శలు వచ్చాయి.తాజాగా మాజీ ఎంపీపీ కవిత వ్యవహారం గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది.